
**యాదగిరిగుట్ట శ్రీలక్ష్మి నర్సింహాస్వామి వారి ఆలయ పరిసర ప్రాంతాలను పర్శిలించిన కార్యనిర్వాహణాధికారి.**



16లో...


# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 8, నవంబర్ 2025 16 పేజీలు




# వంతెన కష్టాలు తొలగేనా?



- రోజుల తరబడి పోటెత్తుతున్న వరద నీరు
- యాదాద్రి జిల్లాలో అసంపూర్తిగానే అనేక వంతెనలు
- అవస్థల పాలవుతున్న అవుతున్న ప్రజానీకం
- శిలాఫలకలకే పరిమితం అవుతున్న బ్రిడ్జిల నిర్మాణం
- ఆగుతూ ...సాగుతున్న నిర్మాణాలు
- ఏళ్ల తరబడి పిల్లర్ల దశలోనే కొన్ని..
- మరికొన్ని శంకుస్థాపనలకే..
- నెరవేరని నేతల హామీలు..

2లో..

*యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :*

దశాబ్దాల క్రితం నిర్మించిన వంతెనలు యాదాద్రి భువనగిరి జిల్లాలో కొన్ని శిథిలావస్థకుచేరాయి. నూతనంగా నిర్మించిన వారధులు అసంపూర్తిగానిరుపయోగంగా మారాయి.


## కంప్యూటర్ టీచర్ నియామకానికి కసరత్తు

2లో..

- విద్యార్థులకు కంప్యూటర్ పై అవగాహన పెంచేందుకు దోహదం
- దశలవారీగా నియామకం
- రెండు దశాబ్దాల తర్వాత నియమించేలా చర్యలు

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

రోజురోజుకు సాంకేతిక పరిజ్ఞానము అవసరమవుతుంది. ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో కంప్యూటర్ల ద్వారానే పనులు చక చక సాగుతున్నాయి.



## దేశభక్తి భావనతో నిండిన గేయం
# వందేమాతరం

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

8లో...

*నల్గొండ ప్రభాతవార్త నవంబర్ 7.*




## ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

16లో...



## సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన కమిషనర్

16లో...

కపాస్ కిసాన్ యాప్‌లో బయ్యర్ల కుమ్మక్కుపై రైతుల ఆవేదన

*ఆలేరు, నవంబర్ 7 ప్రభాతవార్త*



# వంతెన కష్టాలు తొలగేనా

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :**

దశాబ్దాల క్రితం నిర్మించిన వంతెనలు యాదాద్రి భువనగిరి జిల్లాలో కొన్ని శిథిలావస్థకుచేరాయి. నూతనంగా నిర్మించిన వారధులు అసంపూర్తిగానిరుపయోగంగా మారాయి. ప్రమాదాలు జరుగుతున్నాపాలకులు పట్టించుకోవడం లేదు. ఆయా గ్రామాలనుకలిపే ప్రధాన రహదారులపై వంతెనలు సమస్యవచ్చినప్పుడే తాత్కాలిక మరమ్మతులతోనేసరిపుచ్చుతున్నారు. వానాకాలంలో భారీ వరదలకుతెగిపోతున్న వంతెనలతో ప్రజలు ఆగమవుతున్నారు.జిల్లాలోని శిథిలమైన వంతెనలపై ప్రభాతవాప్తరిశీలనాత్మక కథనం.యాదాద్రి జిల్లాలో వంతెనల నిర్మాణం పేరుతో ప్రారంభమైన అనేక పనులు ఇప్పటికీ పూర్తి దశకు చేరలేదు. కొన్నింటి వద్ద పిల్లర్లు వేసిన దగ్గరే పని ఆగిపోయింది. మరికొన్ని బ్రిడ్జి నిర్మాణాలు శంకుస్థాపన తర్వాత నిధుల సమస్యలతో నిలిచిపోయాయి.రోజుల తరబడి పోటెత్తే వరదనీరు, రాకపోకలు ఆగిపోవడం, విద్యార్థులు, రోగులు అవస్థలు పడడం. వంతెనలపై పనులు మాత్రం కదలిక లేకుండా ఉన్నాయి. ప్రభుత్వ నిధులు కేటాయించినా, టెండర్లు పూర్తయినా, అనేక చోట్ల నిర్మాణాలు ముందుకు సాగడం లేదు. ఫలితంగా తాత్కాలిక లో లెవెల్ వంతెనలపై ప్రయాణం ప్రమాదకరంగా మారింది. నీటి మట్టం పెరిగినా, వాహనదారులు ప్రాణాల మీదకు తెచ్చుకుని మరి సాహసం చేయాల్సిన దుస్థితి నెలకొన్నది.

**శిథిలావస్థకు చేరిన వంతెనలు..**

యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని అనేక మండలాల్లో దశాబ్దాల కాలం కింద నిర్మించిన అనేక వంతెనలు శిథిలవస్థకు చేరుకున్నాయి దీంతో ఎప్పుడు ఏ వరద ప్రవాహానికి కూలుతుందో తెలియని అయోమయ పరిస్థితి నెలకొనడంతో సమీప గ్రామాల ప్రధానికం బిక్కుబిక్కుమంటు ప్రయాణం చేయాల్సిన దుస్థితి క్షేత్రస్థాయిలో నెలకొన్నది.గుండాల మండలంలోని ప్రధాన రహదారుల్లో లో లెవెల్ వంతెనల నిర్మాణాల సమస్య దశాబ్దాల కాలంగా వేటాడుతూనే ఉంది. ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామన్న నేతల హామీ నీటి మూటలుగానే మిగిలిపోయింది సాక్షాత్తు రోడ్డు భవనాల శాఖ మంత్రి గత సంవత్సరం నూనగూడెం గ్రామానికి వచ్చిన సందర్భంలో గుండాల మండల కేంద్రం నుంచి నూనె గూడెం గ్రామానికి వచ్చే దారి మధ్యలో గల బిక్కేరు వాగుపై వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తున్నట్టు ప్రకటించడంతోపాటు ఈరోజు సాయంత్రం లోపే అందుకు సంబంధించిన జీవోను జారీ చేయాలంటూ ప్రజల సమక్షంలో సంబంధిత ఉన్నత అధికారులను ఆదేశించిన నేటికీ ఇచ్చిన హామీ నెరవేరలేదు . సీతారాంపురం క్రాస్ రోడ్ నుంచి నిర్మాణానికి మరిపడిగా గ్రామాల మధ్య లో లెవెల్ బ్రిడ్జి ఎప్పుడు కూలి ఏ ఉపద్రవం ముంచుకొస్తుందో తెలియని అయోమయ పరిస్థితి నెలకొంది. ఇదే పరిస్థితి పెద్దపడిశాల, వస్తా కొండూరు గ్రామాల్లో మధ్యలో గల లో లెవెల్ వంతెన వద్ద నెలకొన్నది.

**జిల్లాలో ఇతర మండలాల్లో అదే పరిస్థితి...**

భూ దాన్ పోచంపల్లి మండలం జూలూరురుద్రవెల్లి గ్రామాల మధ్యన నిజాం కాలం నాటిలోలెవల్ బ్రిడ్జి శిథిలావస్థకు చేరింది. గత ప్రభుత్వం హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి నాబార్డు నుంచిరూ.8.50 కోట్లు మంజూరు చేసింది. ఇట్టి పనులను 2016లో ప్రారంభించిన తొమ్మిదేళ్లు గడుస్తున్న నేటికీ కొన్ని పిల్లర్ల నిర్మాణాల దశ కే పరిమితమయ్యాయి . ఇదే మండలంలోని మండలంలోని శివారెడ్డిగూడెంరెడ్డిబావి(దంతూర్) గ్రామాల మధ్యన చిన్నేరుబ్రిడ్జి నిర్మాణానికి గత ప్రభుత్వం రూ.6.22 కోట్లుమంజూరు చేసింది. 2021లో శంకుస్థాపన చేయగా,2022 జనవరిలో పనులు ప్రారంభించారు. నాలుగున్నరేళ్లు అయినా ప్రస్తుతం పిల్లర్ల దశలోనే పనులునిలిచిపోయాయి. వరద వచ్చినప్పుడు శివారెడ్డిగూడెం, దంతూర్, వంకమామిడి, ధర్మారెడ్డిపల్లి తదితర గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.జూలూరు రుద్రవెల్లి మబ్రిడ్జి నిర్మాణ పనులు అసంపూర్తిగా ఆగిపోయినాయి ఏళ్ళు గడిచిపోతున్న బిడ్జి నిర్మాణ పనులు పిల్లర్లదశలోనే నిలిచిపోయి ఉత్సాహ విగ్రహం లాగా వెక్కిరిస్తున్నాయి.పోచంపల్లి మండలంలోని ఇంద్రియాల బీబీనగర్ మండలం జంపల్లిగ్రామాల మధ్య మూసీపై బ్రిడ్జి నిర్మాణానికి గత ప్రభుత్వ హయాంలో రూ.2.15కోట్లు, శివారెడ్డిగూడెం, సూరెపల్లి గ్రామామధ్యన మూసీపై బ్రిడ్జి నిర్మాణానికి రూ.2.25 కోట్లు మంజూరయ్యాయి. అయినా పనులు ముందుకు సాగడం లేదు .అనాజిపురంరావిహాడ్ గ్రామాల మధ్యన లో లెవల్ కాజ్వేలపై బ్రిడ్జినిర్మించాల్సి ఉంది.భువనగిరి మండలం బొల్లేపల్లి వలిగొండ మండలం సంగెం గ్రామాల మధ్యన మూసీ నదిపై బీలింగంవద్ద ఉన్న లో లెవల్ బ్రిడ్జి శిథిలావస్థకుచేరింది. మూసీ ఉధృతి పెరిగితే చౌటుప్పల్ భునగిరి మధ్యన రాకపోకలు నిలిచిపోతాయి. స్వయంగా సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్. రేవంత్ రెడ్డి గత సంవత్సరం నవంబర్ 8న ఇదే శివలింగాన్ని దర్శనం చేసుకుని పక్క బిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రజల సమక్షంలో స్పష్టంగా ప్రకటించారు .అయినా ఏడాది గడుస్తున్నా ఈ బిడ్జి నిర్మాణ పనులు కనుచూపుమేర కనిపించడం లేదు. ముఖ్యమంత్రి ఆదేశించిన పనులే మూడు అడుగులు ముందుకు, ఆరడగుల వెనకకు అన్నా చందనంగా మారడంతో ప్రజలు అధికారుల వైఖరి పై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.బొమ్మలరామారం మండలం మునీరాబాద్బండకాడిపెల్లి గ్రామాల మధ్యన శామీర్ పేవాగుపై బ్రిడ్జి నిర్మాణానికి 2022లో రూ.6.50కోట్లు మంజూరయ్యాయి. ఇప్పటికీ పనులు ప్రారంభం కాలేదు.రాజాపేట మండలంలోని పారుపల్లి వాగుపై ఉన్న కల్వర్టు 2010లో కొట్టుకుపోతే అప్పటి ప్రభుత్వం సుమారుగా 12.6 కోట్ల నిధులను మంజూరు చేసిన నేటికీ పనులు ప్రారంభానికి నోచుకోలేదు. ఆలేరు మండలం కొలన్ పాక, సిద్దిపేట వెళ్లే రహదారి మధ్యలో గల కాజ్ వే స్థానంలో బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు జరిగిన పనులు ఆశించిన స్థాయిలో ముందుకు సాగని వాతావరణం కనిపిస్తుంది.ఆలేరు మున్సిపాలిటీ పరిధిలో బహుద్దూర్ పేటమంతపురి వెళ్లే మార్గంలో ఉన్న రెండు లో లెవల్బ్రిడ్జిలపై వరద వస్తే రాకపోకలు నిలిచిపోతున్నాయి. హైలెవల్ బ్రిడ్జి నిర్మించాలని ప్రజలుకోరుతున్నారు..రాజపేట మండలంలో ఆర్ అండ్ బి పరిధిలో మూడు బ్రిడ్జిలు మంజూరి అయ్యాయి. నాలుగు సంవత్సరాల క్రితం మంజూరీ కాగా బేగంపేట హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి 9.5 కోట్ల రూపాయలు మంజూరి కాగా ఇప్పటివరకు ఆరుకోట్లకు పైగా కాంట్రాక్టర్కు డబ్బులు మంజూరి అయ్యాయి. చివరలో ప్యాచ్ వర్క్ మిగిలిపోయింది. 90 శాతానికి పైగా రాజపేటకు వివిధ వాహనాలపై వచ్చే పొట్టి మరి లో లెవెల్ బ్రిడ్జి ఇంతవరకు పనులు ప్రారంభం కాలేదు. హై లెవెల్ బ్రిడ్జిగా ప్రతిపాదనలు పంపి 7.5 కోట్ల రూపాయలు మంజూరు కాగా వివిధ కారణాలవల్ల పనులు మాత్రం ప్రారంభించలేదు. పారుపల్లి బ్రిడ్జి సగం పిల్లర్ల వరకు పనులు అయ్యాయి. పారిపల్లి బ్రిడ్జి నిర్మాణం కోసం 12..6 కోట్ల రూపాయలు మంజూరి అయ్యాయి. మూడు ముఖ్యమైన బ్రిడ్జిల నిర్మాణాలు కాకపోవడంతో రాజపేట మండలానికి వచ్చే ప్రయాణికులు అనేక ఇబ్బందులు పడుతున్నారు.

# ఘనంగా వందేమాతరం గీతం ఆలాపన

## -తాసిల్దార్ ముప్పుకృష్ణ

**నల్లబెల్లి, నవంబర్ 7, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం వందేమాతరం గీతం ఘనంగా ఆలపించారు. ఈ సందర్భంగా స్థానిక తాసిల్దార్ ముప్పు కృష్ణ మాట్లాడుతూ. వందేమాతర గీతం రచించబడి 150 సంవత్సరాలు ఆయన గుర్తు చేశారు. ఈ గీతం బంకిం చంద్ర చటర్జీ అనే మహాకవి 1882 సంవత్సరంలో ఆనందమఠం అనే నవలలో రచించి పొందుపరిచారు. ఈ నేపథ్యంలో ఈ గీతం స్వతంత్ర పోరాట ఉద్యమంలో ప్రజలకు స్ఫూర్తినిచ్చిందని దీంతో స్వాతంత్రం సిద్ధించిన తర్వాత భారత జాతీయ జాతీయ గీతాలలో ఒకటిగా నిలిచిందని ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉదయం 10 గంటలకు తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో సిబ్బంది ముక్తకంఠంతో ఈ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది గ్రామపంచాయతీ సిబ్బంది అంగన్వాడీ సిబ్బంది తోపాటు రేషన్ డీలర్లు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.మండలంలోని అన్ని గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలు, కార్యాలయాలు, మండల కేంద్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సంబంధిత శాఖ అధికారులు సిబ్బంది వందేమాతర గీతాన్ని ఆలపించారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

**నల్లబెల్లి, నవంబర్ 7, ప్రభాతవార్త**

నల్లబెల్లి మండల కేంద్రానికి చెందిన అలనాటి లైసెన్స్ కాంట్రాక్టర్ ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే అందరికీ సుపరిచితుడు పిట్టల మల్లయ్య అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి పరామర్శించడంతోపాటు మృతదేహం ముందు ఘన నివాళి అర్పించారు. అనంతరం శ్రద్ధాంజలి ఘటించారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.వీరి వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మాలోతు రమేష్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు పెంతల.కొమరారెడ్డి ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు బాహుసింగ్ నాయకులు రమేష్ తదితరులు ఉన్నారు.

# దుగ్గొండిలో వందేమాతర గీత ఆలపన

**దుగ్గొండి, నవంబర్ 7, ప్రభాతవార్త**

మండల కేంద్రంలో జిల్లా పరిషత్ హైస్కూల్లో వందేమాతర గీత ఆలపన చేశారు. భారత దేశ స్వాతంత్ర్య సమరంలో జాతిని జాగృతం చేసిన వంద మాతర గీతానికి 150 ఏండ్లు నిండాయి. ఈ సందర్భంగా మండల కేంద్రం హైస్కూల్లో ప్రధానోప్యాయులు ఎలుగొండ రామస్వామి, స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఎంఆర్వో నాగేశ్వర్రావు సిబ్బందితో ఉపాధ్యాయులు పాల్గొని స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తిని అందించి గీతాలాపాన చేశారు.

# కంప్యూటర్ టీచర్ల నియామకానికి కసరత్తు

**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)**

రోజురోజుకు సాంకేతిక పరిజ్ఞానము అవసరమవుతుంది. ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో కంప్యూటర్ల ద్వారానే పనులు చక చక సాగుతున్నాయి. ఆన్లైన్ ద్వారా పనులు క్షణంలోనే జరిగిపోతున్న నేపథ్యంలో విద్యార్థి దశ నుండే కంప్యూటర్ పై అవగాహన పెంచుకోవాలి. కాలేజీల్లో విద్యార్థులు కంప్యూటర్ నాలెడ్జి పెంచుకుంటున్నారు. పనులన్నీ కంప్యూటర్తో ముడిపడి ఉండటంతో శిక్షణ తీసుకోవాల్సిన అవసరం విద్యార్థులకు ఎంతైనా ఉంది. ఈ నేపథ్యంలోనే సర్కారు బడుల్లో కూడా కంప్యూటర్ ల్యాబ్స్ లో పనిచేసేందుకు టీచర్లను నియమించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఈ విద్యా సంవత్సరం కొంతమంది వచ్చే విద్యా సంవత్సరం మరి కొంతమంది నియమించేందుకు ప్రభుత్వము కసరత్తు చేస్తుంది. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తూనే మరోవైపు కంప్యూటర్ విద్య విద్యార్థులకు అందుబాటులోకి తెచ్చేలా చర్యలు తీసుకుంటుంది. 5 అంతకంటే ఎక్కువ కంప్యూటర్లు ఉన్న పాఠశాలలకు విద్యార్థులకు శిక్షణ ఇచ్చేలా పొరుగు సేవల విధానములో కొత్తవారిని కంప్యూటర్ ఇన్స్ట్రక్టర్లుగా నియమించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. రెండు దశాబ్దాల తర్వాత వీరి నియామకం జరుగుతుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 20 సంవత్సరాల క్రితం ప్రభుత్వ ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు కంప్యూటర్లను కేటాయించారు. ఐదు సంవత్సరాల కాల పరిమితికి కంప్యూటర్ ఇన్స్ట్రక్టర్లను నియమించారు. పలు కారణాలతో వారిని తొలగించడంతో కంప్యూటర్లు ఆన్ చేసేవారు లేక నిరుపయోగంగా ఉండి ఎందుకు పనికిరాకుండా పోయాయి. తిరిగి రెండు దశాబ్దాల తర్వాత కొత్త వారిని నియమిస్తూ విద్యార్థులకు కంప్యూటర్ నాలెడ్జిని కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఏ ఏ పాఠశాలల్లో కంప్యూటర్ ల్యాబ్స్ ఉన్నాయి ఎన్ని కంప్యూటర్లు ఉన్నాయి తదితర వివరాలను విద్యాశాఖ అధికారులు సేకరిస్తున్నారు. ఆ తర్వాత కంప్యూటర్ ఇన్స్ట్రక్టర్లను నియమించనున్నారు. సూర్యాపేట జిల్లాలో 872, నల్లగొండ జిల్లాలో 1,207 పాఠశాలలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 659 పాఠశాలలు ఉన్నాయి. ఆయా పాఠశాలల్లో ఎక్కడ కంప్యూటర్ ఇన్స్పెక్టర్లు అవసరము అధికారులు పరిశీలిస్తున్నారు. త్వరలో తెలంగాణ టెక్నాలజీ సర్వీసెస్ ద్వారా నియామక ప్రక్రియ చేపట్టనున్నారు. నియమించిన ఒక్కొక్క ఇన్స్పెక్టర్ కి నెలకు గౌరవ వేతనము 15 వేల రూపాయలు ఇవ్వనున్నారు. సంవత్సరంలో 10 నెలలు మాత్రమే వేతనం చెల్లిస్తారు. వేసవి సెలవుల్లో వేతనము ఉండదు. సమగ్ర శిక్ష నిధులను ఇందుకు ఉపయోగించనున్నారు. ఈ విద్యా సంవత్సరం కొంతమందిని వచ్చే విద్యా సంవత్సరం మరి కొంతమందిని నియమించి పూర్తిస్థాయిలో కంప్యూటర్ ఇన్స్ట్రక్టర్లు అందుబాటులో విద్యార్థులకు ఉండేలా కంప్యూటర్ నాలెడ్జ్ ని పెంపొందించేలా కృషి చేస్తున్నారు. కృత్రిమ మేదతో పిల్లల్లో అభ్యసన సామర్థ్యాలు పెంచాలని భావించిన విద్యాశాఖ బెంగళూరుకు చెందిన ఏక్ స్టెప్ ఫౌండేషన్ సహకారంతో గత ఏడాది ఫిబ్రవరి నుంచి రాష్ట్రంలోని పలు పాఠశాలల్లో అసిస్టెడ్ లాంగ్వేజ్ అండ్ మ్యాథ్స్ లెర్నింగ్ ప్రోగ్రామును అమలు చేస్తుంది. ఈ విద్యా సంవత్సరం నుంచి విద్యార్థులకు గణితము సైన్స్ పాఠాలు సమగ్రంగా అర్థమయ్యేందుకు ఆన్లైన్ విధానంలో ఆరవ తరగతి నుంచి ఇంటర్ వరకు ఖాన్ అకాడమీ తరగతులను ప్రారంభించారు. జె ఈ ఈ మెయిన్స్, అడ్వాన్సుడ్, నీట్, ఎప్ సెట్, క్లాట్ తదితర ప్రవేశ పరీక్షల కోసం ఫిజిక్స్ వాలా ద్వారా ఆన్లైన్ పాఠాలు అందుబాటులోకి తెచ్చారు. ఇవన్నీ సమర్థంగా అమలు కావాలంటే కంప్యూటర్లపై అవగాహన ఉన్న బోధకులు అవసరం. విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులకు డిజిటల్ టెక్నాలజీ వినియోగించేందుకు కంప్యూటర్ ఇన్స్ట్రక్టర్లు తోడ్పడతారు. వీరి నియామకంతో సర్కారు బడుల్లో ఉన్న గ్రీన్ బోర్డు కమ్ టీవీ గా ఉపయోగించుకునేందుకు వీలున్న ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్ ను అధికంగా వినియోగించుకునేందుకు అవకాశం ఉంటుంది. సర్కారు బడుల్లో ప్రత్యేక ఉపాధ్యాయులు లేకపోవడంతో కంప్యూటర్లకు రిపేర్లు వచ్చిన పట్టించుకునే నాధుడు లేకుండా పోయాడు. దీంతో కంప్యూటర్లు నిరుపయోగంగా ఉంటున్నాయి. కంప్యూటర్ల పై అవగాహన ఉన్న ఇన్స్ట్రక్టర్లను నియమిస్తే రిపేర్లు వస్తే వెంటనే మరమ్మతులు జరిపించి వినియోగించేలా చర్యలు తీసుకుంటారు. ఈ క్రమంలోనే ప్రభుత్వము సర్కారు బడుల్లో కంప్యూటర్ ఇన్స్పెక్టర్లను నియమించి కంప్యూటర్ నాలెడ్జ్ ని పెంచేందుకు చర్యలు తీసుకుంటుంది. ప్రస్తుత సమాజంలో ఇతర అంశాలపై అవగాహన లేకపోయినప్పటికీ కంప్యూటర్ పట్ల మాత్రం తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలి. ఈ అవగాహనను విద్యార్థి దశలోనే చేసుకోవలసి ఉంటుంది. కొద్ది రోజుల్లో పాఠశాలలకు కంప్యూటర్ ఉపాధ్యాయులు రానున్నారు. సర్కార్ బడుల్లో ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టిన తర్వాత విద్యార్థుల సంఖ్య పెరిగింది. ఆంగ్ల భాష పట్ల పేద విద్యార్థులు సైతం పట్టు సాధిస్తున్నారు. ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చి వివిధ అంశాలపై అవగాహన కల్పిస్తున్నారు. ఈ క్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులకు ఆంగ్ల భాష పట్ల మరింత పరిజ్ఞానాన్ని పెంపొందిస్తున్నారు. దీంతో సర్కారు బడుల్లో విద్యార్థుల సంఖ్య పెరుగుతుంది. ఇది ఇలా ఉండగా కంప్యూటర్ ల్యాబ్స్ ప్రారంభించి ప్రత్యేకంగా విద్యార్థులకు శిక్షణ ఇచ్చేందుకు ఇన్స్ట్రక్టర్లను నియమిస్తే మరింతగా సర్కారు బడుల్లో విద్యార్థుల సంఖ్య పెరిగే అవకాశాలు మెండుగా ఉన్నాయని పలువురు విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. హై స్కూల్ స్థాయిలోనే విద్యార్థులు అవగాహన పెంచుకుంటే భవిష్యత్తు బాగుంటుంది. ప్రభుత్వ నిర్ణయాన్ని విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు స్వాగతిస్తున్నారు.

# నర్సుల నైపుణ్యం బలోపేతం చేయడమే లక్ష్యం

**ఎయిమ్స్!! ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అమితా అగర్వాల్**



**బీబీనగర్,నవంబర్ 7 ప్రభాతవార్త :** నర్సులు రోగుల పట్ల చూపే సానుభూతి, నిరంతర అభ్యాసం లాంటిదని, క్యాన్సర్ నివారణ, నిర్వహణలో నర్సుల నైపుణ్యం పెంపొందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు ఎయిమ్స్!! ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ అమితా అగర్వాల్ అన్నారు. శుక్రవారం జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం సందర్భంగా ఎయిమ్స్!! బీబీనగర్‌లో రేడియేషన్ అండ్ ఆంకాలజీ విభాగం, నర్సింగ్ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో క్యాన్సర్ నివారణ నిర్వహణలో నర్సుల నైపుణ్యాల వృద్ధి అనే అంశంపై సిఎన్ఈ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అమితా అగర్వాల్ మాట్లాడుతూ నర్సులు రోగుల పట్ల చూపే సానుభూతి, నిరంతర అభ్యాసంలాంటిదని, నర్సులు క్యాన్సర్ రోగుల సంరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నారని ఆమె పేర్కొన్నారు. నర్సింగ్ ఆధారిత క్యాన్సర్ సంరక్షణ సేవలను మరింత విస్తరించాలని సూచించారు. సిఎన్ కార్యక్రమంలో ఎయిమ్స్ డీన్ ప్రొఫెసర్ నితిన్ జాన్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మహేశ్వర్ లక్కిరెడ్డి, ఇండోఅమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, ఎంజెఎన్ జె ఆంకాలజీ ఇన్‌స్టిట్యూట్, ఈఎస్ఐసి మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్ సనత్ నగర్‌తో పాటు ఎయిమ్స్!! బీబీనగర్ నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# దేశ ఐక్యతకు ప్రతీక వందేమాతరం

**బిజెపి పట్టణ అధ్యక్షుడు రత్నపురం బలరాం**



**భువనగిరి రూరల్ నవంబర్ 7 ప్రభాతవార్త :** వందేమాతర గీతం రచించి 150 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా పట్టణ కేంద్రంలోని వినాయక చౌరస్తాలో శుక్రవారం బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో వందేమాతర గీతం ఆల పించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం మాట్లా డుతూ భారత దేశ జాతీయ గేయం అయినటువంటి వందేమాతర గీతాన్ని బంకీమ్ చంద్ర చటర్జీ రచించారని వందేమాతరం అంటే మాతృ భూమికి వందనం అనే అర్థంతో ఉద్యమంలో దేశ స్వాతంత్ర్య సమర యోధులు వందేమాతరం నినాదంతో బ్రిటిష్ వారిని గడగడలాడించి దేశాం నుండి తరిమేసి భారతదేశనికి స్వాతంత్రాన్ని తీసుకువచ్చారని దేశ ఐక్యతకు గౌరవానికి ప్రతీక అయినటువంటి వందేమాతర గేయాన్ని ప్రతి ఒక్కరూ స్మరించు కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, సుర్వి శ్రీనివాస్ గౌడ్, నీలం రమేష్, బెజ్జంకి రామకృష్ణారెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి రాళ్లబండి కృష్ణచారి, గుల్లన తిరుమలేష్, ఏనుగు సతీష్ రెడ్డి, తాడూరి రాజ్ కుమార్, వస నర్సింగ్, ఎదగాని సంతోష్, రాజు చారి, శ్రీనివాస్, రత్నపురం ప్రవీణ్, ప్రేమ్ కుమార్, నరేష్, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

# హన్మాన్ నగర్ లో నేషనల్ క్యాన్సర్ డే

**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త :**

జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం అలాగే వందేమాతర గీతం 150 సంవత్సరాల వేడుకల దినోత్సవం పురస్కరించుకొని మెట్ పల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని హనుమాన్ నగర్ లో శుక్రవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లయాన్స్ క్లబ్ అధ్యక్షులు వెల్మల శ్రీనివాస్ రావు మాట్లాడుతూ బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి సౌజన్యంతో ఈనెల 11న లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెట్ పల్లి పట్టణంలో ఉచితంగా క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పట్టణ ప్రజలు క్యాన్సర్ అవేర్నెస్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం వందేమాతరం జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ మాజీ అధ్యక్షులు పోలీస్ శ్రీనివాస్, ఇల్లెందుల శ్రీనివాస్ హనుమాన్ నగర్ డెవలప్మెంట్ సొసైటీ సభ్యులు బల్మూరి శరత్ రావు, సంకు అశోక్, ద్యావనపల్లి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ..

**మోతె.నవంబర్ 7 ప్రభాతవార్త..**

ఉపాధి హామీ పథకంలో జరిగిన పనులలో అవకతవకలు, లోటుపాట్లను




గుర్తించేందుకే ప్రతి సంవత్సరం ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అడిషనల్ డిఆర్డిఒ శిరీష అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో 15వ విడత సామాజిక తనిఖీ ప్రజా వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏప్రిల్ 2024 నుంచి మార్చి 2025 జరిగిన ఉపాధి హామీ పనులపై 29 గ్రామ పంచాయతీలకు సంబంధించిన 385 వర్కులకు జరిగిన 5 కోట్ల 77 లక్షల 33 వేల 145 రూపాయల విలువైన పనులకు గాను రూ.4 లక్షల 32 వేలు రికవరీ చేసినట్లు, సంబంధిత అధికారులకు రూ .61 వేలు పెనాల్టీ వేసినట్లు తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో అధికారులు విధుల పట్ల నిరక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని అన్నారు . ఈ కార్యక్రమంలో అంబుడ్స్ మెన్ లచ్చిరాం నాయక్, విజిలెన్స్ ఆఫీసర్స్ పద్మనాభం, ఆశా రాణి, ఎంపీడీవో ఆంజనేయులు ఏపీవో నగేష్, ఎస్ఆర్పి చెన్నకేశవులు, ఈ సి శ్రీహరి, డిఆర్పిలు, ఉపాధి హామీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జాజిరెడ్డిగూడెం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వందేమాతరం గీతాలాపన

**జాజిరెడ్డిగూడెం నవంబర్ 07 (ప్రభాత వార్త)**



గౌరవ జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు జాజిరెడ్డిగూడెం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఝాన్సీ మేడం గారి ఆధ్వర్యంలో "వందే మాతరం" గీతాలాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీవో గోపీ, సూపరింటెండెంట్ రామకృష్ణ తో పాటు కార్యాలయ సిబ్బంది పాల్గొని దేశభక్తి ఉత్సాహంతో "వందేమాతరం" గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఝాన్సీ మాట్లాడుతూ "దేశమాత పట్ల గౌరవభావం మన అందరిలో నిండాలి. ప్రతి శుక్రవారం వందేమాతరం గీతం దేశభక్తిని మరింత పెంచుతుంది" అని పేర్కొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయం

**మెట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్**

**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు ఖాయమని మెట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ పేర్కొన్నారు. శుక్రవారం జూబ్లీహిల్స్ లోని శ్రీనగర్ కాలనీలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ గోవర్ధన్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు ఖాయమని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీ పథకాలతో విజయం సాధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ సేల్ జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి, టీపీసీసీ ఫిషర్మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ, మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొమ్ముల చిన్నారెడ్డి, జిల్లా కిసాన్ సేల్ ప్రధాన కార్యదర్శి గజ్జి రమేష్, మామిడి రాజశేఖర్ రెడ్డి, లోక ప్రతాప్ రెడ్డి, సింగరపు అశోక్, ఇప్పపల్లి గణేశ్, బద్దం సుధాకర్, గోపిడి నరేష్, మొగిలి రాజేందర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు



# మద్యం మత్తులో భార్యను హత్య చేసిన భ

**మోతె, నవంబర్ 7 ప్రభాతవార్త...**



మద్యం మత్తులో భార్యను భర్త హత్య చేసిన సంఘటన మండలంలోని విబలాపురం గ్రామంలో శుక్ర వారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం విబలా పురం గ్రామానికి చెందిన షేక్ బందేల్లి (50) అనే వ్యక్తి ప్రతిరోజూ మద్యం సేవించే వాడు. గురువారం సాయంత్రం మద్యం తాగి ఇంటికి వచ్చి డబ్బుల విషయంలో భార్యతో వాగ్వాదానికి దిగాడు. ఆగ్రహంతో భార్య షేక్ కరింబి (45)పై కర్రతో విచక్షణారహితంగా దాడి చేశాడు. తలపై తీవ్ర గాయాలు కావడంతో కరింబి అక్కడికక్కడే కుప్పకూలింది. శుక్రవారం ఉదయం కుటుంబసభ్యులు ఆమెను ఆసుపత్రికి తరలించగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు తెలిపారు .కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై అజయ్ కుమార్ తెలిపారు.

# హెచ్ ఎన్ డి ఎస్ ఆధ్వర్యంలో 150 సంవత్సరాల వందేమాతరం జాతీయగీతం ఆలపన.



**మెట్పల్లి అర్బన్, ప్రభాతవార్త :** హనుమాన్ నగర్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో 150 సంవత్సరాల వందేమాతరం జాతీయగీతం ఆలపన వందేమాతరం జాతీయగీత రచయిత బంకిం చంద్ర ఛటర్జీకి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శుక్రవారం దేశవ్యాప్తంగా ప్రజలు వందేమాతరం గీతాన్ని ఆలపించారు. 150 సంవత్సరాల వందేమాతరం వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని, శుక్రవారం హనుమాన్ నగర్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు వంగపల్లి రఘుపతి రావు ఆధ్వర్యంలో జాతీయగీతం ఆలపన శుక్రవారం ఉదయం 10 గంటలకు, దేశవ్యాప్తంగా ప్రజలతో పాటు వందేమాతరం గీతాన్ని ఆలపించారు. చారిత్రక నేపథ్యం 7 నవంబర్ 1875 బంకిం చంద్ర ఛటర్జీ వందేమాతరం గీతాన్ని రచించారు. దీనిని ఆయన రచించిన ఆనంద్ మఠ్ నవలలో పొందుపరిచారు. ఇది భారతదేశ జాతీయ గీతంగా 1950 లో రాజ్యాంగ సభ ద్వారా స్వీకరించబడింది. వందేమాతరం గీతానికి 150 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ప్రజా ప్రదేశాల్లో వందేమాతర గీతం ఆలాపన దేశవ్యాప్తంగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రఘుపతి రావ్, ప్రధాన కార్యదర్శి భూమనందం, అసోసియేట్ అధ్యక్షులు గంగాధర్, మరియు సొసైటీ సభ్యులు శరత్, అశోక్, అంజయ్యా, నరేష్, సత్యనారాయణ, శ్రీహరి, ప్రసాద్, రాజేష్, శ్రీనివాస్, రాములు, రాకేష్ బాలరాజు, అశోక్, సత్తన్న, శంకర్ మరియు మహిళలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ నిలిపివేత.

**మెట్పల్లి అర్బన్,ప్రభాతవార్త :**

శనివారం ఉదయం10:00 గంటల నుండి మధ్యాహ్నాం 12:00 గంటల వరకు సబ్ స్టేషన్లో వార్షిక మరమత్తుల దృష్ట్యా విద్యుత్ నిలిపివేత ఏఈలు జక్కుల అమరేందర్, రవిలు ఒక ప్రకటనలో తెలిపారు. మెట్పల్లి పట్టణంలోని శనివారం టౌన్1, 2 సెక్షన్ పరిధిలో గల పాత బస్టాండ్, వెల్లుల్ల రోడ్, డిపో శాంతి నగర్, రెడ్డి కాలనీ, సాయికృష్ణ సినిమా టాకీస్, మహాలక్ష్మి నగర్ ,బీడి కాలనీ, పోస్ట్ ఆఫీసు, రేగుంట రోడ్డు, సింగపూర్, ఇంద్ర నగర్, వేంపేట రోడ్, అంబేత్కర్ నగర్, మఠంవాడ, లైబ్రరీ, మార్కెట్, చైతన్య నగర్, ఏకలవ్య నగర్, మంచాల శివుడు, సాయిరామ్ కాలనీ, టౌన్ 2 సెక్షన్ పరిధిలో గల అన్ని ఏరియాలలో మార్కెట్, న్యూ బస్టాండ్, అయ్యప్ప టెంపుల్, వెంకటరావుపేట, రేగుంట అన్ని ప్రాంతాలలో విద్యుత్ సరఫరా పిలిపి వేస్తున్నట్లు ఎ ఈ లు జక్కుల అమరేందర్, రవిలు ఒక ప్రకటనలో తెలిపారు కావున వినియోగదారులు సహకరించాలని కోరారు.

## కేఎన్ఎం 1638 వరి విత్తనం పై క్షేత్రస్థాయి ప్రదర్శన



**మునగాల, నవంబర్ 6, ప్రభాతవార్త :**
కేఎన్ఎం 1638 వరి విత్తనం పై మునగాల మండలంలోని గణపవరం, భారఖత్ గూడెం, మాధవరం గ్రామాల్లో క్షేత్రస్థాయి ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ విద్యాలయ ప్రొఫెసర్ రామకృష్ణ బాబు, వ్యవసాయ అధికారి బి రాజు మాట్లాడుతూ శుక్రవారంప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం వ్యవసాయ శాఖ చేపట్టి నటువంటి గ్రామానికి నాణ్యమైన విత్తనం అందించడమే ధ్యేయంగా చేస్తుందన్నారు. అందులో భాగంగా బరాకత్ గూడెం గూడెం , మాధవరం , గణపవరం గ్రామాలలో వరి రీవిలీ 1638 అనే రకం పండించిన రైతులు రణబోతు వీరారెడ్డి , శాఖమూడి అరవింద్ ,చందా రాధాకృష్ణ పొలాల లో క్షేత్ర దినోత్సవం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ రకం యొక్క లక్షణాలను గురించి రైతులకు వివరించారు. రీవిలీ 1638 అనే రకం అగ్గి తెగులు, ఉల్లికోడు తట్టుకొని తక్కువకాల పరిమితి గల అనగా 125 రోజులకే పంట చేతికి వచ్చె, సన్నగింజ రకము అని,అన్నం లో నాణ్యత సాంబ మసూరి తో పాటుగా ఉంటుందన్నారు.కంకికి గింజలు దాదాపు 250 నుంచి 300 వరకు గమనించినట్లు తెలిపారు. కాండం తొలిచే పురుగు ఉధృతి కూడా పెద్దగా లేనందు వల్ల మంచి దిగుబడి వచ్చే అవకాశం ఉందన్నారు. సుమారు 75 కిలోల బస్తాలు 38 నుంచి 40 బస్తాల వరకు పొందవచ్చని అంచనా తెలిపారు. రైతులు జయశంకర్ విద్యాలయం వారి ఆధ్వర్యంలో వరి రకాలు తెగుళ్లను,పురుగులను తట్టుకొనే నాణ్యమైన విత్తనాలు మంచి దిగుబడులు ఇచ్చే రకాలు అందుబాటులో ఉన్నాయని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అసౌకర్యాల మధ్య ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు పట్టించుకోని జిల్లా యంత్రాంగం




**మునగాల ,నవంబర్ 7, ప్రభాతవార్త :**
మండలంలోని మునగాల రేపాల ఉన్నా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సరైన వసతులు లేక రోగులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు అన్నారు. శుక్రవారం స్థానిక మునగాల ,రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సర్వేలో అనేక అంశాలు వెలుగులోకి వచ్చాయని వారు తెలిపారు రేపాల , మునగాల మండల కేంద్రంలో ఉండేటటువంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సరైన వసతులు లేవన్నారు. రోగులకు మంచినీరు కూర్చోటానికి కుర్చీలు సరైన మందులు లేక ఇబ్బంది పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అంగట్లో అన్ని ఉన్న అల్లుడి నోట్లో శని ఉన్నట్లు మండల కేంద్రంలో నిర్మించిన నూతన భవనం నిర్మించుకున్నప్పటికీ అట్టి భవనంలో సరైన వసతులు లేవని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మునగాల హాస్పిటల్లో 10 పోస్టులు ఖాళీ ఉన్నప్పటికీ అవి భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఒక్కరే డాక్టర్ ఉండటం వల్ల రోగులకు సరైన వైద్యం అందట్లేదని అన్నారు. కాళీ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. రోగులకు రక్త పరీక్ష చేసేందుకు సరైన పరికరాలు లేక సూర్యాపేటకు తరలిస్తున్నారని అన్నారు జాతీయ రహదారిపై ఉన్న ఈ హాస్పిటల్లో గతంలో పోస్టుమార్టం సెంటర్ ఉన్నప్పటికీ ఆ సెంటర్ను తొలగించడం సరైన కాదని తెలిపారు. వెంటనే పోస్టుమార్టం కేంద్రాలను పునర్ధించాలని డిమాండ్ చేశారు,ఈ సర్వే కార్యక్రమంలో వ్యవసాయకార్మిక సంఘం జిల్లాఉపాధ్యక్షులు సోమపంగు జానయ్య, అరె రామకృష్ణారెడ్డి,మండల నాయకులు కిన్నెర వెంకన్న,గడ్డ వెంకన్న,లక్ష్మయ్య,తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న జోనల్ స్థాయి క్రీడలు



**నడిగూడెం, నవంబర్ 7, ప్రభాతవార్త:**
స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో 11వ జోనల్ స్థాయి స్పోర్ట్స్ మీట్ లో భాగంగా క్రీడలు కొనసాగుతున్నాయి. సూర్యాపేట, నల్లగొండ జిల్లాల నుండి 9 పాఠశాలల విద్యార్థులు క్రీడల్లో పాల్గొన్నారు. కబడ్డీ, వాలీబాల్, కోకో, పరుగుపందెం, లాంగ్ జంప్ తదితర క్రీడలు పోటాపోటీగా జరిగాయి. నడిగూడెం, మఠంపల్లి, నకిరేకల్, డిండి, కొండమల్లేపల్లి, సూర్యాపేట, నిడమనూరు, జీవి గూడెం, కట్టంగూర్ విద్యార్థుల మధ్య పోటాపోటీగా పోటీ జరిగింది. ఆయా పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు పోటీలను నిర్వహించారు. డి సి ఓ, సిహెచ్ .పద్మ క్రీడలను పరిశీలించారు. విద్యార్థులు క్రీడలను నైపుణ్యాలను ప్రదర్శించడం పట్ల అభినందించారు. పలు క్రీడల్లో విజయాలను సాధించిన వారిని అభినందిస్తూ రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయిలో కూడా రాణించాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి, పలు పాఠశాలల ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## మునగాలలో వందేమాతర గీతాలాపన




**మునగాల ,నవంబర్ 7, ప్రభాతవార్త :**
మునగాల మండలంలో వందేమాతరం గీతం 150 వసంతాల వేడుకల సందర్భంగా ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో వందేమాతరం గీతాలాపన కార్యక్రమం చేపట్టారు.దేశస్వాతంత్రోద్యమానికి ఉత్తేజాన్నిచ్చి,కోట్లాదిమంది భారతీయులలో దేశభక్తిని కొల్పిన వందేమాతరం గీతం శుక్రవారం ఉదయం 10 గంటలకు మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో, స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదురుగా ఉన్న రహదారిపై సామూహిక వందేమాతరం గీతాలాపన ఘనంగా నిర్వహించారు . అలాగే మండల పరిధిలోని పలు గ్రామపంచాయతీ ల ముందు వందేమాతర గీతాలాపన చేశారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సరిత, ఆర్ఐలు రామారావు, మంజుల, ఎంపీడీవో రమేష్ దీని దయాల్, ఎస్సై ప్రవీణ్ కుమార్, ఎంపీఓ నరేష్, ఏపీఓ శైలజ, మోడల్ స్కూల్ , కస్తూర్బా గాంధీ పాఠశాల ఉపాధ్యాయి బృందం, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వందేమాతర గీతాన్ని ఆలపించిన విద్యార్థులు



**చిలుకూరు, నవంబర్ 7, ప్రభాతవా**
వ్తందేమాతర గీతాన్ని రచించి నేటికీ 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం స్థానిక బస్టాండ్ సెంటర్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు, వివిధ నాయకులు సామూహిక గీతాలాపన నిర్వహించి, జాతీయ సేవా పతాకం వాల్ ఇంటర్ లతో నిర్వహించి వందేమాతర నినాదాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా పలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమకారుల్లో పోరాట స్ఫూర్తిని రగిలించిన గీతం వందేమాతరం అని అన్నారు. దేశభక్తిని గౌరవంగా చాటుదామని నినాదించారు. వందేమాతరం గీతాలాపన చేసి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, విద్యార్థులు అధ్యాపకులు తదితరులుపాల్గొన్నారు.

## కోదాడ వార్త



## వందేమాతరం గీతాలాపన



**నడిగూడెం, నవంబర్ 7, ప్రభాతవార్త:**
వందేమాతర గీతాన్ని రచించి నేటికి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా శుక్రవారం స్థానిక కొల్లు లక్షీ ్మనరసమ్మ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ డి. విజయ నాయక్ అధ్యక్షతన బోధన, బోధనేతర సిబ్బంది విద్యార్థినీ,విద్యార్థుల చేత సామూహిక గీతాలాపన నిర్వహించి,జాతీయ సేవా పథకం వాలంటీర్లచే వందేమాతరం నినాదం, బహిరంగ గానంపై పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ విజయ్ నాయక్ మాట్లాడుతూ చటర్జీ యొక్క వందేమాతర గీత కూర్పు భారతదేశాన్ని ఒక దివ్యమైన తల్లిగా (భారతమాత) కీర్తిస్తూ, శక్తివంతమైన ప్రత్యామ్నాయాన్ని అందించిందని వందేమాతరమంటే “తల్లికి నేను నమస్కరిస్తున్నాను“ అనే పదాలు సంస్కృతం బెంగాలీ సమ్మేళనంలో రాయబడిన దేశభక్తికి ఒక ప్రతీకగా కొనియాడారు. కేజీబీవీ విద్యార్థులు కూడా వందేమాతర గీతాలాపన చేశారు. ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్సై అజయ్ కుమార్, జాతీయ సేవా పథక ప్రోగ్రాం అధికారులు డాక్టర్ షేక్. జాన్ పాషా , కర్నాటి శ్రీధర్ , కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## రూ. 23 వేలు ఆర్ధిక సహాయం



**నడిగూడెం, నవంబర్ 7, ప్రభాతవార్త**
:మండలంలోని రత్నవరం గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ కార్మికుడు మొలుగూరి నరసింహారావు మూడు నెలల క్రితం మృతి చెందారు. మండలంలో ని పలు గ్రామపంచాయతీల సిబ్బంది మృతుని కుటుంబానికి శుక్రవారం ఆర్థిక సహాయం అందజేశారు. రూ. 23 వేలు సిఐటి యు మండల కన్వీనర్ మల్లెల వెంకన్న ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికులు ఈ ఆర్థిక సహాయం మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. నరసింహారావు చిత్రపటానికి పూలమాల లు వేసి నివాళులర్పించారు. గ్రామపంచాయతీ కార్మికులంతా ఐక్యంగా ఉండి సమస్యలను పరిష్కరించుకోవాలని కార్మికులకు ఇబ్బంది కలిగినప్పుడు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు షేక్ సుభాని, చిమట నాగరాజు చాపల వెంకన్న, అల్లి వీరస్వామి, చిలకల కమలాకర్, రాజుల వెంకట్రామయ్య ,మొలుగురు వెంకమ్మ, దున్న భువనేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపి డాక్టర్లు ఆర్ధిక సహాయం

**చిలుకూరు, నవంబర్ 7, ప్రభాతవా**
చ్తిలుకూరు మండల ఆర్ఎంపి యూనియన్ మిత్రుడు సిద్ధిక్ కు ఇటీవల కాలంలో బైపాస్ సర్జరీ జరిగింది. దీంతో ఆర్ఎంపి చిలుకూరు మండల కమిటీ స్పందించి బాధితున్ని పరామర్శించి అతని మెరుగైన చికిత్స కోసం 22 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో



ఆర్. ఎం. పి సంఘం జిల్లా అధ్యక్షుడు భుజంగరావు, ప్రధాన కార్యదర్శి వెంకన్న గౌడ్, జిల్లా డిస్లాన్ కమిటీ అధ్యక్షుడు వెంకటప్పయ్య, చిలుకూరు మండల అధ్యక్షులు తురక ఉపేందర్, ఉపాధ్యక్షులు కోటిరెడ్డి, కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, కోశాధికారి శ్రీనివాస్, పరశురాములు, గౌరవ సలహాదారుడు ఎస్. కె గౌస్ పాషా, రమణ, రాజు, మున్న, విజయ్, ఖలీల్ తదితరులు ఉన్నారు.

## దేశ ప్రజల్లో చైతన్యం నింపిన గేయం వందేమాతరం



హాలియా, ప్రభాతవార్త, నవంబర్ 7:
దేశ స్వాతంత్రోద్యమ సమయంలో వందేమాతర గేయం దేశ ప్రజలను ఏకం చేసిందని ఉద్యమకారుల్లో ఉత్తేజం నింపిందని హాలియా న్యూ కిడ్స్ పాఠశాల డైరెక్టర్ మనాది రవిందర్ అన్నారు. జాతీయ గేయం వందేమాతరం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేసిన విజ్ఞప్తి మేరకు శుక్రవారం హాలియా న్యూ కిడ్స్ పాఠశాలలో ఉదయం 10 గంటలకు విద్యార్థులు జాతీయ జెండా చేత భూని వందేమాతర గేయాన్ని ప్రత్యేకంగా ఆలపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందేమాతరం గేయం మన దేశ సంస్కృతి చారిత్రక గుర్తింపుకు ప్రతీక అన్నారు. ఇది ప్రతి భారతీయుడు హృదయంలో ప్రత్యేకమైన స్థానం కలిగి ఉందని తెలిపారు. దేశ స్వతంత్ర పోరాటంలో ప్రతిఘటన ఐక్యత ఆత్మగౌరవానికి చిహ్నంగా నిలిచిందన్నారు. 1875 నవంబర్ 7న వందేమాతర గేయాన్ని బకించంద్ర చటర్జీ రచించడం జరిగిందని తెలిపారు. 195 బెంగాల్ విభజన సందర్భంగా ఈ వందేమాతరం గేయం దేశవ్యాప్తం కావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మనాది శ్రీలత, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## క్రికెట్ ప్లేయర్ అరుంధతి రెడ్డి ని ఘనంగా సత్కారం



హాలియా (తిరుమలగిరి) సాగర్ నవంబర్ 07,ప్రభాతవార్త :
తాజాగా జరిగిన 2025 ఉమెన్స్ ప్రపంచ కప్ లో భారత జట్టు తరపున ప్రాతినిధ్యం వహించిన తిరుమలగిరి మండల కేంద్రానికి చెందిన సీనియర్ కబడ్డీ క్రీడాకారుడు రైల్వే శాఖ వెంకట్ రెడ్డి కుమార్తె మహిళా క్రికెట్ జట్టులో తన ప్రతిభతో దేశానికి గర్వకారణంగా నిలిచిన తెలుగు క్రికెట్ ప్లేయర్ అరుంధతి రెడ్డి ని ప్రజా భవన్ లో రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరుంధతి రెడ్డి సన్మానించి, ఆమె కృషి, అంకితభావం, ప్రతిభను ప్రశంసించారు.మన తెలంగాణ యువత ప్రతిభతో అన్ని రంగాల్లో ప్రపంచ వేదికపై వెలుగులు పంచుతున్నారు. క్రీడలలో మహిళల భాగస్వామ్యం పెరుగుతూ ఉండటం గర్వకారణం.అన్నారు అరుంధతి లాంటి క్రీడాకారిణులు భావి తరాలకు ఆదర్శం.అన్నారు రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అన్ని విధాలుగా ప్రోత్సాహాని అందిస్తుంది అని ధన్యవాదాలు తెలిపారు

## ఐక్యత అఖండతకు ప్రతీకగా వందేమాతరం

హాలియా (నాగార్జునసాగర్) ప్రభాతవార్త నవంబర్ 7
స్వాతంత్ర్య పోరాటంలోవందే మాతరం జాతీయ గేయం ఉద్యమకారులకు మనోబలాన్ని ఇచ్చి,సామాన్యులను సమరయోధులుగా పోరాడటానికి స్ఫూర్తినిచ్చినగేయం వందే మాతరం గేయం అని నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ సూపరెంట్ ఇంజనీర్ మల్లికార్జున రావు అన్నారు, శుక్రవారం భారతదేశ జాతీయ గీతం వందేమాతరం ను రచించి 2025 నవంబర్ 7 నాటికి 150 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమం చేపట్టింది.ఈ నేపథ్యంలో నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ కార్యాలయంలో ఎస్ ఈ మల్లికార్జునరావు అధ్యక్షతన ఈఈ సీతారాం,ప్రాజెక్ట్ స్పెషల్ ప్రొడక్షన్ ఫోర్స్ ఆర్ఐ శ్రీనివాసరావు,ఎస్సై రఘుబాబు,డిఈ లు,సిబ్బందితో కలిసి వందేమాతరం గీతం 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కార్యాలయంలో అత్యంత వైభవంగా వేడుకలను నిర్వహించారు,ఈ సందర్భంగా ముందుగా జాతీయ గీతాన్ని ఆలపించారు,వందేమాతరం గీతాలాపన దేశభక్తిని చాటుకున్నారు,అనంతరం ప్రాజెక్ట్ ఎస్ ఈ మల్లికార్జునరావు మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలోవందే మాతరం జాతీయ గేయం ఉద్యమకారులకు మనోబలాన్ని ఇచ్చి,సామాన్యులను సమరయోధులుగా పోరాడటానికి స్ఫూర్తినిచ్చినగేయం వందే మాతరం గేయం అని అన్నారు,వందే మాతరం దేశ ఐక్యత అఖండతకు ప్రతీకగా నిలిచింది,దేశ సాధన కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు,బాధ్యత వహించారని అన్నారు,ఈ కార్యక్రమంలో ఈఈ సీతారాం, ఏఈలు,కృష్ణయ్య,విజయ్,డిఇలు,సాగర్ ప్రాజెక్ట్ స్పెషల్ ప్రొడక్షన్ ఫోర్స్,ఆర్ ఐ శ్రీనివాసరావు,ఎస్సై రఘుబాబు,ఏఎస్ఐలు ఎస్పీఎఫ్ సిబ్బంది,ఇరిగేషన్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రైతు దినోత్సవం.

తిపురారం, నవంబర్ 7. ప్రభాతవార్త:.



భారతీయ వరి పరిశోధన సంస్థ ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన రైతు దినోత్సవం శుక్రవారం హైదరాబాద్ నుండి రాజేంద్రనగర్ లో ఘనంగా నిర్వహించినట్లు కంప సాగర్ కృషి విజ్ఞాన కేంద్రం కార్యక్రమాల సమన్వయకర్త డాక్టర్ కే. చంద్రశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు దినోత్సవ సందర్భంగా మండలంలోని నీలాయి గూడెం గ్రామానికి చెందిన కంచి సోమయ్య నేరుగా విద్యనేరుగా విత్తే వరి సాగు విధానం అవలంబిస్తున్న సున్న యాజమాన్య పద్ధతులు, అనుముల మండలం చల్మా రెడ్డి గూడెం గ్రామానికి చెందిన కట్టెబోయిన రమాదేవి సస్యరక్షణ లో నూతన పద్ధతులపై వారు చూపిన ప్రతిభ ఆధారంగా వారికి ఉత్తమ రైతు పురస్కారాలు అందించి ఘనంగా సన్మానించినట్లు తెలిపారు.

## జలాశయం నీటిమట్టం 590 అడుగులు ఇన్ ఫ్లో 67,674,క్యూసెక్కులు

హాలియా (నాగార్జునసాగర్) ప్రభాతవార్త నవంబర్ 7
నాగార్జునసాగర్ ప్రాజెక్టు స్వల్పంగా వరద నీరు కొనసాగుతుంది,శుక్రవారం సాయంత్రానికి,ఎగువనున్న శ్రీశైలం జలాశయం నుంచి సాగర్ ప్రాజెక్ట్ కు ఇన్ ఫ్లో 67,674,వేల క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది,ఈ నేపథ్యంలో ప్రాజెక్టు అధికారులు 2 క్రస్ట్ గేట్లు ఐదు అడుగుల మేరా ఎత్తి 16,200,క్యూసెక్కుల నీటిని విడదాలచేస్తున్నారు,ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు,ప్రస్తుతం నీటిమట్టం 590 అడుగులు ఉంది ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థం 312.0450 టీఎంసీలు కాగా ప్రస్తుతం పూర్తిస్థాయిలో 312.0450,నీటిమట్టం ఉంది,సాగర్ కుడి కాల్వ ద్వారా 10,000,క్యూసెక్కులు,ఎడమ కాల్వ ద్వారా 5,367,క్యూసెక్కులుజలాశయం ప్రధాన జల విద్యుత్ కేంద్రం ద్వారా 34,307.క్యూసెక్కులుఎస్ఎల్బీసీ,ద్వారా 1,800 క్యూసెక్కులు,ప్రాజెక్టు నుంచి పూర్తిస్థాయిలో 67,674,వేల క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల అవుతుంది,జలాశయం పూర్తిస్థాయిలో నీటి నిల్వ ఉండడంతో ఎగువ నుంచి జలాశయానికి వస్తున్న మొత్తం నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.ఈ నెలలో అతి భారీ వర్షాలు కురవడంతో జలాశయం నుంచి నీటి విడుదల కొనసాగుతుంది, తెలుగు రాష్ట్రాలలో ఈనెలలో తుపాను ఉండడంతో ఈనెల చివరి వరకు వరద నీరు కొనసాగే అవకాశం ఉంది.

## నూతన దంపతులను ఆశీర్వదించిన సిబ్బంది

పెద్దవూర నవంబర్ 7 ప్రభాతవార్త
పెద్దవూర మండల కేంద్రంలోని రాఘవేంద్ర ఫంక్షన్ హాల్ లో శుక్రవారం బీసీ హాస్టల్ వార్డెన్ నరసింహ వివాహ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి నల్గొండ జిల్లా వసతి గృహ సంక్షేమ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు భీమ గాని రణదీవే, కార్యదర్శి ఆనందం సత్యనారాయణ, టీఎన్జీవోస్ యూనియన్ నాయకులు రామకృష్ణారెడ్డి, సుమన్, నుస్రత్ అలీ, అలాగే మిర్యాలగూడ డివిజన్ ఎస్సీ, ఎస్టీ, బీసీ వసతి గృహ సంక్షేమ సంఘం అధ్యక్షులు విక్రమ్ నాయక్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అతిథులకు పెద్దవూర గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల వార్డెన్ !! టీఎన్జీవోస్ యూనియన్ నల్గొండ జిల్లా సంయుక్త కార్యదర్శి కొల్లు బాలకృష్ణ స్వాగతం పలికి, సన్మానం చేశారు.ఈ వేడుకలో బీసీ శాఖ వసతి గృహ సంక్షేమ అధికారులు పి. హరీష్, బి. రాకేష్, కే. ప్రసాద్, ఎన్. శోభన్, సి.హెచ్. సైదులు మరియు ఆశ్రమ పాఠశాల పెద్దవూర సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ గీతం ఆలాపన

తిరుమలగిరి నవంబర్ 7 ప్రభాతవార్త
తిరుమలగిరి మండల కేంద్రంలోని వివిధ ప్రభుత్వ ప్రైవేటు ఆఫీసుల వద్ద వందేమాతరం గేయాన్ని ప్రతి ఒక్కరూ ఆలాపరించారు భారత స్వాతంత్ర్య సమరంలో బంకించంద్ర ఛటర్జీ రాసిన వందేమాతర గేయం కీలకపాత్ర పోషించి భారతీయులలో చైతన్యాన్ని రగిలించిందని తిరుమలగిరి ఎంపీడీవో లాజర్ అన్నారు. వందేమాతర గేయం 150 సంవత్సరాల సంబరాల కార్యక్రమానికి తిరుమలగిరి మండలంలోని తాసిల్దార్ మరియు ఎంపీడీవో జడ్పీహెచ్ఎస్ తిరుమలగిరి హైస్కూల్లో ఎంపీపీ ఎస్ తిరుమలగిరి పాఠశాలలో జెడ్ పి హెచ్ ఎస్ తొండ పాఠశాలలో జడ్పీహెచ్ఎస్ తాటిపాముల పాఠశాలలో జడ్పీహెచ్ఎస్ వెలిశాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సామూహిక వందేమాతర గేయాలాపనకు ఘనంగా చేశారు ఈ కార్యక్రమాన్ని తాటిపాముల జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలకు ముఖ్యఅతిథిలుగా ఎంపీడీవో లాజర్ , మండల విద్యాధికారి శాంతయ్య హాజరై శ మాట్లాడుతూ వందేమాతర గేయం నేటి సమాజానికి స్ఫూర్తి దాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల నాయబ్ తాసిల్దార్ జానీ మహ్మద్ రెవెన్యూ సిబ్బంది ఎంపీడీవో కార్యాల సిబ్బంది ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి:



తిపురారం, నవంబర్ 7. ప్రభాతవార్త:
రైతులు మధ్య దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ పథక సంచాలకులు ఎడవల్లి శేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక మండల కేంద్రంలో ఇందిరా క్రాంతి పథం ( ఐకెపి) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహశీ ల్దార్ గాజుల ప్రమీల, ఎంపీడీవో కున్ రెడ్డి విజయ కుమారి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ నిబంధనలను పాటించి నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించి మద్దతుధర తోపాటు బోనస్ పొందాలన్నారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు అవసరమైన ఏర్పాటు చేసుకొని నిర్ణీత పద్ధతులు ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు. సకాలంలో కాంటాలు వేయడంతో పాటు కొనుగోలు కేంద్రాలను అవసరమైన మౌలి క వసతులను ఏర్పాటు చేసుకొని ఎగుమతులు, దిగుమతులు సక్రమంగా జరిగేలా చూడాలన్నారు. ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా ధాన్యం కొనుగోళ్ల ను పారదర్శకంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీసీ చైర్మన్లు మర్ల చంద్రారెడ్డి, జానయ్య, స్థానిక తాజా మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డి, నాయకులు మార్తి భరత్ రెడ్డి, అనుముల శ్యాంసుందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఏపీఎం కాసూరి నాగేందర్, మండల సమాఖ్య క్య అధ్యక్షురాలు నాగమణి, సిఅర్పి రేణుక, సీసీలు బాలునాయక్, హేమానాయక్,అన్నపూర్ణ తదితరులున్నారు.

## సమిష్టిగా వందేమాతర గేయాలా పన.

తిపురారం, నవంబర్ 7. ప్రభాతవార్త:.



దేశ గీతం వందేమాతర గేయాన్ని దేశభక్తి ఉట్టిపడేలా సమిష్టిగా అన్ని ప్రభుత్వ కార్యాల యాలతో పాటు విద్యా సంస్థల్లో శుక్రవారం ఆలపించారు. వందేమాతర గీతం రచించి 150 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో



విద్యార్థులతో నిర్వహించిన వందేమాతర గీతాలాపన కార్యక్రమంలో ఎంపీడీవో కున్ రెడ్డి విజయ కుమారి, ఎంఈఓ రమావత రవి నాయక్, సీనియర్ అసిస్టెంట్ చెన్నూరి భరద్వాజ్, స్థానిక పంచాయతీ కార్యదర్శి కోడిరెక్క రాజేందర్, ఉపాధ్యాయులు కార్యాలయ సిబ్బందితో కలిసి పాల్గొన్నారు. అదేవిధంగా తహశీ ల్దార్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో తహశీ ల్దార్ గాజుల ప్రమీల ఆధ్వర్యంలో వందేమాతర గీతాలాపన నిర్వహించారు. ఆదర్శ పాఠశాలలో....... బంకించంద్ర చటర్జీ రచించిన వందేమాతర గీతానికి 150 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా కంప సాగర్ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ మలికంటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో విద్యార్థులతో మానవహారం నిర్వహించి 150 ఆకారంలో విద్యార్థులను కూర్చోబెట్టి ప్రత్యేక ఆకర్షణగా గీతాలాపన కార్యక్రమం నిర్వహించి గేయ ప్రాముఖ్యతను వివరించారు.

# కొండమల్లేపల్లి పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ

రోడ్డు ప్రమాదాల నిర్వహణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి.

**ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి**

**శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ సిబ్బంది**

**అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి**

*కొండమల్లేపల్లి, 7 నవంబర్, ప్రభాతవార్త:*

దేవరకొండ సబ్ డివిజన్ పరిధిలో కొండపల్లి పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిధిలో పరిసరాలు పరిశీలించారు. సిబ్బంది పనితీరు గురించి ఎస్పై ను అడిగి తెలుసుకున్నారు. రిసెప్షన్ మేనేజ్మెంట్, ఉమెన్ హెల్ప్ డెస్క్, లాకప్, ఎస్ హెచ్ ఓ రూము తదితర ప్రదేశాలను, సిబ్బందికి కేటాయించిన కిట్లను పరిశీలించారు. స్టేషన్ పరిధిలో నమోదవుతున్న, నమోదైన కేసుల వివరాలు, స్టేషన్ రికార్డు లను ఎస్పీ తనికి చేసి కేసుల దర్యాప్తు విషయంలో అధికారులు అలసత్వం వహించవద్దని అన్నారు. దర్యాప్తులో ఉన్న కేసులను సమగ్ర విచారణ చేపట్టి నిందితులకు చట్ట ప్రకారం శిక్షపడేలా కృషి చేయాలన్నారు. ప్రతిరోజు గ్రామాన్ని గ్రామ పోలీసు అధికారులు సందర్శించి ప్రజలతో మమేకం అవుతూ నేర నియంత్రణకు కృషి చేయాలని ప్రజా



ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం లేకుండా బాధితుల పట్ల తక్షణమే స్పందించాలని ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను తీర్చాలని ఆయన సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు నేర నియంత్రణకు కృషి చేయాలని, బ్లూ కోల్ట్, పెట్రో కార్ డ్యూటీ లో ఉన్నప్పుడు 100 కాల్స్ కి తక్షణమే స్పందిస్తూ, వెంటనే సంఘటన స్థలానికి చేరుకునే సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. పెట్రోలింగ్ సమయంలో పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లను ప్రతి రోజు తనిఖీ చేయాలని స్టేషన్ పరిధిలో సిసిటీవీలో ఏర్పాటుపై దృష్టి సాధించి ఏర్పాటుకు కృషి చేయాలని ఎస్పీ అన్నారు. సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగం పై విద్యార్థులకు,



ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బంది పని చేయాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలు అయిన గంజాయి, ఆక్రమ ఇసుక రవాణా, పిడిఎస్ రైస్ అక్రమ రవాణా, జూదం లాంటి వాటి పై ఉక్కు పాదం మోపాలని అన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక నిఘా ఉంచాలని, ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్, ఓవర్ స్పీడ్, ట్రిపుల్ డ్రైవింగ్, మైనర్లు వాహనాలు నడుపుట వంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని ఎస్పి పోలీస్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ మోనిక, సీఐ నవీన్ కుమార్, ఒసేయ్ రమేష్, స్టేషన్ సిబ్బంది ఉన్నారు.




## కానిస్టేబుల్స్ పై దాడి చేసిన నిందితులు అరెస్ట్

*చండూర్, 7 నవంబర్,ప్రభాతవార్త:*

చండూరు మున్సిపల్ కేంద్రంలో విధి నిర్వహణలో ఉన్న కానిస్టేబుల్స్ పై దురుసుగా ప్రవర్తించి దాడి చేసిన నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. మంగళవారం రాత్రి ఇద్దరు కానిస్టేబుల్స్ గస్తీ నిర్వహిస్తుండగా భవానీ ఫంక్షన్ హాల్ పక్కన మద్యం బాటిల్స్ తో ఉన్న కారింగు క్రాంతి కుమార్, మహమ్మద్ సాజిద్ బాబా, నాజర్ పాషా అను వారిని విధి నిర్వహణలో ఉన్న పోలీసులు అక్కడి నుండి వెళ్లిపోవాలని సూచించగా, సదరు వ్యక్తులు పోలీస్ వారిపై దురుసుగా ప్రవర్తించడంతోపాటు దుర్భాషలాడుతూ దాడి చేసినట్టు, ఈ విషయంపై కానిస్టేబుల్ ఫిర్యాదు మేరకు పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి శుక్రవారం ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్ కు పంపడం జరిగిందని ఎస్ఐ నర్సింగ్ వెంకన్న గౌడ్ తెలిపారు.

## వందేమాతరం గేయానికి నేటితో 150 సంవత్సరాలు



*చండూరు, 7 నవంబర్, ప్రభాతవార్త:*

పంపించంద్ర చటర్జీ రాసిన వందేమాతర గేయం నేటితో 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శుక్రవారం ఆర్డిఓ కార్యాలయంలో జాతీయ గేయాలపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చండూరు ఆర్డీవో శ్రీదేవి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ తోటల సాగును ప్రోత్సహించాలి



*కోదాడ, నవంబర్ 7, ప్రభాతవార్త :*

ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం పరిధిలోని రైతులను వరికి ప్రత్యామ్నాయం గా ఆయిల్ పామ్ తోటలను సాగు చేసే విదంగా ప్రోత్సహించాలని జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి తీగలనాగయ్య, జిల్లా కోపరేటివ్ అధికారి పి ప్రవీణ్ కుమార్ లు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గుడిబండ రైతు వేదికలో పిఎసిఎస్ కార్యదర్శులకు, ఉద్యాన, వ్యవసాయ శాఖ అధికారులకు నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యదర్శులు సంఘం పరిధిలో 100 ఎకరాలు ఆయిల్ పామ్ సాగు చేసే విదంగా రైతులను గుర్తించి సంబంధిత అధికారులకు జాబితా అందజేయాలన్నారు. నీటి వసతి ఉన్న రైతులు ఆయిల్ పామ్ తోటలను సాగు చేస్తే ప్రభుత్వం ద్వారా మొక్కలను, డ్రిప్ రాయితి,తోటల పెంపకనికి పెట్టుబడి నిమిత్తం ఎకరాకు 4200/ రూపాయలు నగదు రైతులకు అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ ఆదేశాలను పరిగణలోకి తీసుకొని సంబంధిత అధికారులు రైతులను ఆయిల్ పామ్ తోటలు సాగు చేసే విదంగా క్షేత్ర స్థాయి లో పని చేయాలన్నారు. అందుకు వ్యవసాయ, ఉద్యాన, పి ఏ సి ఎస్ అధికారులు ప్రయత్నం చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో కోదాడ పి ఏ సి ఎస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,సాంకేతిక ఉద్యాన అధికారి ముత్తినేని మహేష్, కోదాడ, హుజుర్నగర్ డివిజన్ ఉద్యాన అధికారులు, పి అనిత, ఎల్ ప్రదీప్తి, అసిస్టెంట్ రిజిస్ట్రర్లు కే పద్మజ ఎం రాంబాయి, మండల వ్యవసాయ అధికారిని రజని తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలుగా కవిత

*నాంపల్లి, 7 నవంబర్, ప్రభాతవార్త:*



తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు నల్లగొండ జిల్లా ఐదవ మహాసభలో జిల్లా ఉపాధ్యక్షురాలు గా నాంపల్లి మండలానికి చెందిన రామావత్ కవిత, కమిటీ సభ్యురాలుగా ఎదుళ్ల సునీత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూనియన్ ఉద్యమంలో చురుగ్గా పనిచేస్తున్నందుకు జిల్లా కమిటీ గుర్తించి తమను ఎన్నిక చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మునుముందు ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం మరిన్ని ఉద్యమాలలో పాల్గొని పని చేయాలని యూనియన్ సభ్యులు తెలుపుతూ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అభినందనలు తెలియజేసిన వారిలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమోళి, సిఐటియు నాంపల్లి మండల కన్వీనర్ కమిటీ సభ్యులు రేవల్లి యాదయ్య, నాంపల్లి శ్రీనివాసులు, హరే కృష్ణ, నరేష్, లలిత,లక్ష్మమ్మ, మరియమ్మ, ఉన్నారు.

## క్యాన్సర్ పై అవగాహన సదస్సు:

*తిరుమలగిరి నవంబర్ 7 ప్రభాతవార్త*

తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు లైన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ గుండాల మురళీధర్ మరియు స్థానిక డాక్టర్ వందన సమక్షంలో క్యాన్సర్ ఎందుకు వస్తుంది: పాన్, గుట్కా, పొగాకు, సిగరెట్, పర్యావరణ కాలుష్యం వలన వచ్చును. క్యాన్సర్ కు గల సాధారణ లక్షణాలు: శరీరంలో ఎక్కడైనా గడ్డలు ఏర్పడడము, నోట్లో పుండ్లు, గడ్డలు పగిలి రక్తము కారడము, తొందరగా బరువు తగ్గిపోవడం, ఎక్కువగా దగ్గు ఉండడము గల కారణాలు వివరించి, క్యాన్సర్ నివారణ పద్ధతు లు స్క్రీనింగ్ చేయించుకోవడం, పొగాకు పదార్థాలు పూర్తిగా మానుకోవడం, ప్రతిరోజు నడవడం, వ్యాయామలు చేయడము గురించి అర్థమయ్యే విధంగా తెలియజేశారు క్యాన్సర్ బారిన పడిన వారికి పండ్లు పంపిణీ చేసినారు.. ఈ కార్యక్రమంలో లయన్స్ ,క్లబ్ సెక్రటరీ డాక్టర్ రమేష్ నాయక్ , లయన్ గిరి గౌడ్ లయన్ కృష్ణమాచారి లయన్ బుక్క శ్రీనివాస్ ,పీహెసి సూపర్వైజర్ , ఆశా వర్కర్ ర్లు క్యాన్సర్ వ్యాధినపడినవారు పాల్గొన్నారు.

## కల్లుగీత కార్మికుల ఎక్స్గ్రేషియా బకాయిలను వెంటనే విడుదల చేయాలి

*చండూరు ,7 నవంబర్, ప్రభాతవార్త:*




ప్రమాదవశాత్తు తాటి చెట్ల పైనుంచి పడి మరణించిన కల్లుగీత కార్మికులకు చెల్లించాల్సిన 13 కోట్ల రూపాయల ఎక్స్రేషన్ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని గీత పనిమారాల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పల్లె శంకర్ గౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం చండూరు ఎక్సైజ్ కార్యాలయంలో ఆకారి సిఐ పద్మను కలిసి వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గీత కార్మికులందరికీ వృత్తి రక్షణ కవచాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. గీత వృత్తిలో పనిచేస్తూ చనిపోయిన కుటుంబాలకు ఎక్స్రేషియా ఐదు లక్షల నుండి 10 లక్షల రూపాయలకు పెంచాలని, తాత్కాలిక గాయాలతో బాధితులైన వారికి రెండు లక్షల రూపాయలు చెల్లించాలని, మెడికల్ బోర్డు విధానాన్ని రద్దుచేసి ప్రభుత్వ సివిల్ అసిస్టెంట్ సర్జన్ పర్యవేక్షణలో శాశ్వత వికలాంగుల నిర్ధారణ సర్టిఫికెట్ పద్ధతిని పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలోని అన్ని కళ్ళు గీత సహకార సంఘాలు టిఎఫ్టిలకు శాశ్వత లైసెన్స్ అర్హులైన అందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గీత పనిమారాల సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు గంట నగేష్, కర్నాటి వెంకటేశం, మల్లేశం, అంజయ్య, పాల్గొన్నారు

# వందేమాతర గీతాలాపన దేశ ఐకమత్యాన్ని చాటాలి

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

150 వసంతాల వందేమాతర ఉత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో 2000 మంది పౌరులు, విద్యార్థులు, పోలీసు సిబ్బందితో నిర్వహించిన భారీ ర్యాలీలో జిల్లా ఎస్పీ నర్సింహా పాల్గొని మాట్లాడారు. వందేమాతర గీతం రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జిల్లా కేంద్రంలోని స్థానిక 60 ఫీట్ రోడ్డు నుండి వాణిజ్య భవన్ సెంటర్ వరకు వందేమాతరం నినాదాలు భారత్ మాతాకీ జై నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ భారతదేశం యొక్క స్థితిగతులను భారతదేశంలో ఉన్న పరిస్థితులను ప్రజల యొక్క అభిమతాన్ని తెలియపరుస్తూ బంకించంద్ర చటర్జీ ఈ వందేమాతర గీతాన్ని రచించారు అని అన్నారు. నేటికీ 150 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా జిల్లా కేంద్రంలో ఘనంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది అన్నారు.

వందేమాతర గీతం భారతదేశానికి స్వతంత్రం రాకముందు ప్రతి పల్లెలో ప్రతి పట్టణంలో కులమతాలకు అతీతంగా ప్రజలను చైతన్య పరిచి ముందుకు తీసుకువచ్చి ఐక్యతతో భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించడంలో ముఖ్య భూమిక పోషించిందని వందేమాతరం గొప్పతనం ఈ పాట వలన ఎందరో త్యాగదనులు దేశం కోసం పోరాడిన గొప్ప చరిత్ర ఈ పాటకు ఉందని తెలియజేశారు .సూర్యాపేట పట్టణంలో వివిధ పాఠశాల విద్యార్థులతో కలిసి భారీ ర్యాలీ ర్యాలీగా పాల్గొని వాణిజ్య భవన్ సెంటర్లో జాతీయ పతాకావిష్కరణ చేశారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి జనార్దన్ రెడ్డి, డిఎస్పి ప్రసన్నకుమార్, నరసింహ చారి, సిఐ వెంకటయ్య, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, ఎస్ ఐ లు పోలీసు సిబ్బంది, పట్టణ ప్రముఖులు,వందేమాతరం గీతాలాపన కమిటీ సభ్యులు నాగవెల్లి ప్రభాకర్, పర్వతం శ్రీధర్ కుమార్, తోట శ్యామ్ ప్రసాద్, ప్రసన్న, దశరథ, సృజన కుమార్ , ఉపేందర్, వెంకట్ రెడ్డి, హైమవతి, శ్రీదేవి, నరసింహ,వివిధ పాఠశాలల విద్యార్థులు, ఉపాద్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రారంభమైన చెకుముకి సైన్సు సంబురాలు

**కనుకుంట్ల విద్యా సాగర్, రాష్ట్ర కమిటీ సభ్యుడు, జె. వి. వి.**

**నకిరేకల్ ప్రభాతవార్త నవంబర్ 7** ప్రముఖ భారతీయ శాస్త్రవేత్త నోబెల్ బహుమతి గ్రహీత, సర్ సివి రామన్ జయంతి రోజున నవంబర్ నెల 7వ తేదీన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జన విజ్ఞాన వేదిక తెలంగాణ నిర్వహించే చెకుముకి సైన్సు సంబురాల పాఠశాల స్థాయి పరీక్ష నకిరేకల్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలోని చిట్యాల, నార్కెట్పల్లి, కట్టంగూరు, నకిరేకల్, కేతపల్లి, శాలిగౌరారం మండలాల లోని వివిధ పాఠశాలలలో జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా జె. వి. వి. రాష్ట్ర కమిటీ సభ్యుడు కనుకుంట్ల విద్యా సాగర్ పాఠశాల స్థాయి సైన్స్ ఫెస్ట్ ని నల్లగొండ జిల్లా నకిరేకల్ మండలంలోని నోముల ఉన్నత పాఠశాలలో ప్రారంభించి, క్వశ్చన్ పేపర్ రిలీజ్ చేసి, పర్యవేక్షించారు. పాఠశాల స్థాయి నిర్వహించిన, సహ కరించిన పాఠశాలల యాజమాన్యాలకు ఉపాధ్యాయ వర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల స్థాయిలో ముందు స్థానంలో నిలిచిన విద్యార్థులు 21న మండల స్థాయి పరీక్ష లో పాల్గొనవలసిన ఉంటుంది. 28న జిల్లా స్థాయి పరీక్ష మరియు డిసెంబర్ 12, 13 మరియు 14 తేదీల్లో రాష్ట్ర స్థాయి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని వాటిని విజయవంతం చేయవలసిందిగా కోరారు. మండల స్థాయి ఎంపిక విధానం:ఇంగ్లీష్ మీడియం లేదా తెలుగు మీడియం ప్రైవేట్ పాఠశాల నుంచి ఒక టీమ్డే



స్కాలర్స్ కేటగిరీ నుంచి ఒక టీమ్, రెసిడెన్షియల్ కేటగిరీ నుంచి ఒక టీమ్,(అన్ని సామాజిక వర్గాల రెసిడెన్షియల్ స్కూల్స్ , టి.యస్. మోడల్ స్కూల్స్ , కెజిబివి స్కూల్స్)తెలుగు మీడియం (డే స్కాలర్స్ కేటగిరీ లేదా రెసిడెన్షియల్ కేటగిరీ) నుంచి ఒక టీమ్ సైన్స్ ప్రచార సంస్థ జనవిజ్ఞాన వేదిక నిర్వహించే చెకుముకి సైన్స్ సంబురాలు విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తిని కల్గించడానికి, సైన్స్లో ప్రావీణ్యతను పెంచటానికి, సృజనాత్మక శక్తిని వెలికితీయడానికి, శాస్త్రీయ ఆలోచనలు, పరిశీలనాసక్తిని రేకెత్తించడానికి, సైన్స్ అధ్యయనాన్ని ప్రోత్సహించడానికి, శాస్త్రీయ ధృక్పథాన్ని పెంపొం దించడానికి, శాస్త్రవేత్తలుగా ఎదగటానికి తోడ్పడతాఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మిరియాల చర్మరాజు ఉపాధ్యాయులు సుందరి జ్యోతి భూపతి వెంకన్న శ్రీనివాసాచారి యాదగిరి పాల్గొన్నారు




# గాలి కుంటు వ్యాధి టీకాలు వేయించాలి

**కట్టంగూర్, నవంబర్ 7, ప్రభాతవార్త,**



పశువులకు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు టీకాలు వేయించాలని విబిఆర్ఒ డాక్టర్ నీరజ, కట్టంగూర్ మండల పశు వైద్యాధికారి డాక్టర్ రవి కుమార్ అన్నారు. కట్టంగూరు మండలంలోని మల్లారం, కట్టంగూరు గ్రామాల్లో శుక్రవారం పశువర్ధక శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలను వారు పరిశీంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి సోకితే పాల ఉత్పత్తి తగ్గి పాడిరైతులకు ఆర్థిక నష్టం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యల్.ఎస్.ఏ. అరుణ, గోపాల మిత్రులు చెరుకు శ్రీనివాస్, కావాటి యాదగిరి, ఓ ఎస్ కిరణ్ పాల్గొన్నారు.

# ఆశ వర్కర్ల సమస్యల పరిష్కారానికి ఐక్య ఉద్యమాలు

**కట్టంగూర్, నవంబర్ 7, ప్రభాతవార్త,**



ఆశా వర్కర్ల హక్కులకోసం ఐక్యంగా ఉద్యమాలు చేసి సాధించు కుందామని, ఉద్యమాల ద్వారానే మన సమస్యలు పరిష్కారం అవుతాయని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్( సిఐటియు ) జిల్లా ప్రధాన కార్యదర్శి తవిటి వెంకటమ్మ, సోషల్ మీడియా కన్వీనర్ చెరుకు జానకి, జిల్లా కమిటీ సభ్యురాలు సభ్యురాలు భూపతి రేణుక తెలిపారు. నవంబర్ 6 తేదీనాడు నల్లగొండ జిల్లా కేంద్రంలో దొడ్డి కొమరయ్య భవనంలో జరిగిన ఆశ వర్కర్స్ యూనియన్ ( సిఐటియు ) నల్లగొండ జిల్లా 5వ మహాసభలో మమ్మల్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్న ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు.

ఈ సందర్భంగా శుక్రవారం వారు కట్టంగూరులో విలేకరులతో మాట్లాడుతూ ఆశ వర్కర్ల అందరూ హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాటం చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆశా కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని, కేంద్ర ప్రభుత్వం ఇండియన్ లేబర్ కౌన్సిల్ సమావేశాలు నిర్వహించి కార్మికుల హక్కుల సాధన కోసం కృషి చేస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆశ వర్కర్లతో వెట్టిచాకిరి చేయిస్తుందని, 45వ లేబర్ కమిషన్ సమావేశాల్లో నిర్వహించిన సమస్యలను పరిష్కరించకుండా 11 సంవత్సరాలనుండి ఐ ఎల్ సి సమావేశాల్లో ఏర్పాటు చేయడం లేదని మండిపడ్డారు. 2018లో సుప్రీంకోర్టు కార్మికులందరికీ కనీస వేతనం 26000 నిర్ణయించాలని గుర్తు చేశారు. ఆశ కార్మికులు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారుసుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఆశాలను ఉద్యోగుల గుర్తించాలని అన్నారు. ఆశల పోరాటంపై ఆంక్షలు విధించడం సిగ్గుచేటు అని చేశారు. అనేక రకాల కార్మికుల పోరాటాలు చేస్తుంటే ధర్నాలు వద్దు దరఖాస్తులు ఇవ్వండి సరిపోతుందని చెప్పడం సరికాదన్నారు. రానున్న కాలమంతా పోరాటాల కాలమని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపైన పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించ డానికి అశా కార్యకర్తలు అందరూ సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో యూనియన్ మండల అధ్యక్షురాలు చౌగోని ధనలక్ష్మి, సబ్ సెంటర్ లీడర్లు బొజ్జ సైదమ్మ, సావిత్రి, రేణుక, చిత్రం పద్మ, పెంజెర్ల అనిత, గండ మల్ల సంధ్య, దాసరి సుజాత, గదపాటి భారతి, సుజాత, తదితర ఆశా వర్కర్లు పాల్గొన్నారు .

# పోలీస్ స్టేషన్లో వందేమాతరం గేయాలాపన

**కట్టంగూర్, నవంబర్ 7, ప్రభాతవార్త,**



మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో శుక్రవారం ఎస్ఐ మునుగోటి రవీందర్ ఆధ్వర్యంలో వందేమాతరం గేయాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ఎస్సై రవీందర్ మాట్లాడుతూ 1875 నవంబర్ 7న బంకిం చంద్ర చటర్జీ వందేమాతర గేయాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్ లో పోలీస్ సిబ్బందితో కలిసి వందేమాతర గేయాన్ని ఆలపించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కట్టంగూరు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

**డి ఆర్ డి ఓ వై .శేఖర్ రెడ్డి**





**తిప్పర్తి నవంబర్ 7 ప్రభాతవార్త** వరి ధాన్యం కొనుగోళ్ల ను వేగవంతం చేయాలని డి ఆర్ డి ఓ వై. శేఖర్ రెడ్డి అన్నారు. మండలంలోని ఐకెపి నిర్వాహకులు అనిశెట్టి దుప్పలపల్లి. అంతయ్య గూడెం. జంగారెడ్డిగూడెంలో శుక్రవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాలలో అన్ని వసతులు కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు తాగునీరు. టెంటు. తేమ శాతం కొలిచే యంత్రాల్లో గన్ని బ్యాగ్స్. టార్పిన్లు కాంటాలు అందుబాటులో ఉండాలన్నారు కొనుగోలు చేసిన వెంటనే కేటాయించిన మిల్లులకు దాన్యం తరలించాలని. అన్ని రకాల రిజిస్టర్ లను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ధాన్యం తరలింపులో వాహనాల కొరత రాకుండా చూడాలన్నారు కొనుగోలు కేంద్రాల్లో ఉన్న రైతులను మ్యాచరు కొలతలు సరిగ్గా పనిచేస్తున్నాయా అని రైతులని అడిగి తెలుసుకున్నారు గత కొద్ది రోజులుగా వర్షాలు రావడంతో కొంత ఇబ్బంది అయినప్పటికీ వర్షాలు గత నాలుగు రోజులుగా తగ్గుముఖం పడడంతో మ్యాచర్ వచ్చిన వాటిని వేగవంతంగా కొనుగోలు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో. ఏపిఎం సంకు హరికుమార్ నిర్వాహకులు. సీసీ శ్రీనివాస్. తండు రాణి. కవిత. సునీత.. మల్లయ్య రుమాన పాల్గొన్నారు .

# గవర్నర్ పర్యటన బిసి నాయకుల ముందస్తు అరెస్టు

**చొప్పదండి ప్రభాతవార్త,**



రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పర్యటన నేపథ్యంలో బీసీ సంఘాల నాయకులను పోలీస్ లు ముందస్తు అరెస్టు చేశారు గవర్నర్ శుక్రవారం శాతవాహన యూని వర్సిటీకి సంబంధించిన 2 వ స్నాతకొచ్చవ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా హాజరుకాను నేపథ్యంలో గవర్నర్ వస్తే తమను ముందస్తుగా అరెస్టు చేయడం ఏంటని ప్రజాస్వామ్యంలో నిరసనలు ధర్నాలు తెలుపు హక్కు అందరికీ ఉందని అరెస్ట్ అయిన బీసీ సంఘం నాయకులు కరీంనగర్ జిల్లా బిసి సంఘం ఉపాధ్యక్షులు ఆకుల సురేష్ చొప్పదండి మండల బీసీ సంఘం అధ్యక్షులు ఏ గొల్లపు రాజకుమార్ అన్నారు

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్లినిక్ డే

**మల్యాల , ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం క్లినిక్ డే నిర్వ హించారు, ఈ సందర్భంగా గర్భిణీలకు ఆరోగ్య పరి శీలనతో పాటు అవసరమైన పరీక్షలు నిర్వహించి, పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు, సమాజ ఆరోగ్యాన్ని మీరు పరిచయం దిశగా ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మునుముందు ఇటువంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహించనున్నట్లు వైద్యాధికారి మోనిక తెలిపారు,

# వందేమాతర జాతీయ గీతం సామూహికాలాపన కార్యక్రమాన్ని చేపట్టిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ ప్రభాతవార్త నవంబర్ 7.





శుక్రవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయావరణలో కలెక్టర్ కార్యాలయ సిబ్బందితోపాటు, వివిధ శాఖల అధికారులు, సిబ్బందితో వందేమాతరం జాతీయ గీతాన్ని సామూహికంగా ఆలపించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బంకిం చంద్ర చటర్జీ వందేమాతర గీతాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భాన్ని పురస్కరించుకొని వందే మాతర జాతీయ గీతాన్ని సామూహికంగా ఆలపించే కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ రోజు చారిత్రక దినమని, బాధ్యతగల పౌరులుగా ప్రతి ఒక్కరి మనసులలో నిలిచిపో తుంది వందేమాతర గీతానికి మరోసారి దేశవ్యాప్తంగా ఒక గుర్తింపు రావడానికి ఇది మంచి అవకాశమని అన్నారు.వందేమాతర జాతీయగీతం కలెక్టర్ కార్యాలయం తో పాటు, జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ,సంస్థలు, విద్యా సంస్థల్లో పాడడం జరిగిందని తెలిపారు. జాతి, మత, కుల, ప్రాంతీయ భావన లేకుండా, దేశానికి మంచి గుర్తింపు వచ్చేలా వందేమాతర జాతీయ గీతం సామూహిక ఆలాపన ఉపయోగపడుతుందన్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, నల్గొండ ఆర్డిఓ వై .అశోక్ రెడ్డి, కలెక్టర్ కార్యాలయ ఏ ఓ మోతిలాల్, జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# నల్గొండ ప్రభుత్వ వైద కళాశాలలో ర్యాగింగ్ జరిగినట్టు విద్యార్థుల నుండి జిల్లా యంత్రాంగానికి ఎలాంటి ఫిర్యాదు అందలేదు

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ. ప్రతినిధి. ప్రభాతవార్త నవంబర్. 07**

నల్లగొండ ప్రభుత్వ వైద్య కళాశాలలో ర్యాగింగ్ జరిగినట్లు మీడియాలో వచ్చిన వార్తలపై జిల్లా కలెక్టర్ శుక్రవారం రోజు స్థానిక సంస్థలు ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్ నల్గొండ ఆర్ డి ఓ అశోక్ రెడ్డిలతో కలిసి ప్రభుత్వ వైద్య కళాశాలను సందర్శించారు ఈ విషయంపై జిల్లా యంత్రాంగం విద్యార్థులతో సుదీర్ఘంగా చర్చించినట్లు వెల్లడించారు. తమ చర్చల్లో సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులతో స్నేహ పూర్వకమైన వాతావరణంలోనే మెలిగినట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. వైద్య కళాశాల ప్రిన్సిపల్ సత్యనారాయణ, హెచ్ ఓ డి లు,అధ్యాపక బృందం, విద్యార్థి సంఘాల నాయకులు, మెంటర్లు, విద్యార్థులతో ఆమె విడివిడిగా చర్చించారు. మీడియాలో వచ్చిన వార్తల దృష్ట్యా నిజంగా వైద్య కళాశాలలో జరిగిన సంఘ టనలను వివరించాలని ఆమె విద్యార్థులను అడిగారు. తమను ఎవరు ర్యాగింగ్ చేయలేదని, స్నేహపూర్వక వాతావరణంలోనే తాము ఉన్నామని విద్యార్థులు జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడుతూ ర్యాగింగ్ అంశాన్ని ప్రభుత్వం చాలా సీరియస్ గా తీసుకుంటున్నదని, ఎవరైతే ర్యాగింగ్ కు పాల్పడతారో వారు చట్టరీత్యా తప్పు చేసిన వారవుతారని, అలాంటి వారిపై క్రమశిక్షణ చర్యలు ఉంటాయని తెలిపారు. కళాశాలల్లో ర్యాగింగ్ జరగకుండా ప్రతి వైద్య





కళాశాలకు మెంటర్లను ఏర్పాటు చేయడమే కాకుండా, ర్యాగింగ్ నిరోధక కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని , ఎక్కడైనా ర్యాగింగ్ కు పాల్పడినా, ర్యాగింగ్ రూల్స్ కు వ్యతిరేకంగా ప్రవర్తించినా వారిపై కఠిన చర్యలు ఉంటాయని, ఎలాంటి రికమండేషన్లు పనిచేయవని, విలువైన జీవితాన్ని విద్యార్థులు కోల్పోవాల్సి ఉంటుందని హెచ్చ రించారు. ఏవైనా సమస్య ఉంటే విద్యార్థులు తమ దృష్టికి తీసుకురావాలని, ర్యాగింగ్ వంటి వాటికి పాల్పడవద్దని సూచించారు .తల్లిదండ్రులు ఎంతో కష్టపడి విద్యార్థులను చదివిస్తారని, ఒక డాక్టర్ గా రాణించేందుకు ఎంతో కష్టపడి నీట్ రాయడంతో పాటు, 5 సంవత్స రాలు ఎంబిబిఎస్ విద్యను అభ్య సించాల్సి ఉంటుందని, సమాజంలో ఒక మంచి డాక్టర్ గా సేవలందించే విషయంపై వైద్య విద్యార్థులు దృష్టి సాధించాలి, ముఖ్యంగా తల్లిదండ్రులను బాధపెట్టకుండా వారి గురించి ఆలోచించాలని ఆమె వారికి హితబోధ చేశారు. ర్యాగింగ్ వల్ల అందరికీ చెడ్డ పేరు వస్తుందన్నారు. ర్యాగింగ్ చేస్తే కళాశాల నుండి బహిష్కరణకు గురి కావడమే కాకుండా, క్రిమినల్ కేసులు నమోదవుతాయని, దీనివల్ల జీవితమే నాశనం అయిపోతుందని తెలిపారు. నల్గొండ వైద్య కళాశాలపై వచ్చిన ర్యాగింగ్ అంశం తీవ్రంగా పరిగణించి సీసీటీవీ ఫుటేజీలను సైతం పరిశీలించడం జరుగుతున్నదని ఆమె స్పష్టం చేశారు. ఇకపై వైద్య కళాశాలలో ఆకస్మికంగా విద్యార్థుల గదులను తనిఖీ చేయడం జరుగుతుందని, ఎవరైనా తప్పు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. అదే సమయంలో ఏవైనా సమస్యలు ఉంటే విద్యార్థులు జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని, స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ లేదా నల్గొండ ఆర్డిఓ కు తెలియజేయాలని సూచిస్తూ వారి ఫోన్ నెంబర్లను విద్యార్థులకు తెలియజేశారు. స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్ , స్థానిక ఆర్డిఓ అశోక్ రెడ్డి ,కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సత్యనారాయణ, అధ్యాపక బృందం ఉన్నారు.

# నల్లగొండ వార్త

# ధాన్యం కొనుగోలను ఆకస్మిక తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్

తిప్పర్తి నవంబర్ 7 ప్రభాతవార్త



ధాన్యం కొనుగోలు కేంద్రాలలో నాణ్యత ప్రమాణాలతో వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ ఆదేశించారు. శుక్రవారం అయన తిప్పర్తి మండలం కేశరాజు పల్లి లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసి ధాన్యం కొనుగోళ్లను పరిశీలించారు. 17!! తేమతో, తాలు,తరుగు లాంటివి లేకుండా నాణ్యత ప్రమాణాలతో వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, జాప్యం చేయవద్దని, వర్షం వచ్చినట్లయితే ధాన్యం తడిసిపోయెందుకు అవకాశం ఉంటుందని ,అందువల్ల ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. అనంతరం ఆయన ఇదే మండలం అనిశెట్టి దుప్పలపల్లి వద్ద ఉన్న వెంకటేశ్వర రైస్ మిల్లు ను తనిఖీ చేసి మిల్లులో ఖరీఫ్ ధాన్యం అన్లోడింగ్ ప్రక్రియ పరిశీలించారు. ఎలాంటి జాప్యం లేకుండా మిల్లుకు వచ్చిన ధాన్యాన్ని అన్లోడ్ చేసుకోవాలని, ఇందుకుగాను అవసరమైన హమాలీలు, స్థలాన్ని సిద్ధంగా ఉంచుకోవాలని, తరుగు, తాలు పేరిట, తూకం పేరిట రైతులను ఇబ్బంది పెట్టవద్దని, ఎట్టి పరిస్థితుల్లో ధాన్యం లో కోత విధించవద్దని చెప్పారు. అనంతరం అదనపు కలెక్టర్ ఎస్ఎల్బీసీ వద్ద ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. జిల్లా సహకార అధికారి పత్యా నాయక్, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేష్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ గోపికృష్ణ, తదితరులు ఉన్నారు.



# విద్యార్థుల బతుకులను చదువులను రోడ్డు పాలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.

## నల్గొండ డివిజన్ ఉపాధ్యక్షులు నవదీప్ . డివిజన్ నాయకులు రియాజ్

**నల్లగొండ ప్రభాతవార్త నవంబర్ 7 .** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్గొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం గేటు ముందు పుస్తకాలు పట్టుకొని చదువుతూ నిరసన తెలియజేయడం జరిగింది. అనంతరం ..నల్గొండ డివిజన్ ఉపాధ్యక్షులు నవదీప్ , డివిజన్ నాయకులు రియాజ్. మాట్లాడుతూ గత వారం రోజులుగా డిగ్రీ పీజీబీ ఫార్మసీ బీటెక్ కాలేజీలు స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని కళాశాల యజమాన్యాల సమ్మెకు పోవడంతో ఎస్సీ ఎస్టీ బీసీ పేద మధ్యతరగతి విద్యార్థుల చదువులు రోడ్డుపాలయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. పేద మధ్యతరగతి విద్యార్థులు చదువులు ముందుకు పోవాలని విద్యార్థులకు కావాల్సిన సదుపాయాలు సౌకర్యాలు ,స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వవలసిన ప్రభుత్వాలే విద్యార్థుల పైన కక్షగట్టి పేద మధ్యతరగతి విద్యార్థులపై సవతి తల్లి ప్రేమ చూపిస్తూ విద్యార్థులను చదువుకు దూరం చేయడం బాధాకరమన్నారు. పరీక్షల సమయంలో కళాశాలలో నడవకుండా సిలబస్ పూర్తి గాకుండా విద్యార్థులు ఏ విధంగా పాస్ అవుతారు పరీక్షలు ఏ విధంగా రాస్తారు అని ప్రభుత్వం విద్యార్థుల పక్షాన ఆలోచించి తక్షణమే బకాయిలో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేసి బడుగు బలహీన విద్యార్థుల చదువులు ముందుకు పోయే విధంగా ప్రభుత్వం ప్రవేట్ కళాశాల యజమాన్యాలతో చర్చలు చేయాలని అన్నారు. లేనిపక్షంలో విద్యార్థులు సంవత్సరం చదువు వెనుకబడి ప్రమాదం ఉందని హెచ్చ ంచారు. స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేసేంతవరకు నిరంత రాయంగా భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ పోరాడుతుంది ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు మహేష్, చైతు, వెంకట్, అఖిల్ రమేష్, హరి, కృష్ణ, కళ్యాణ్, రామ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు



# దేశభక్తి భావనతో నిండిన గేయం వందేమాతరం : అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త : ప్రతి పౌరుడిలో దేశభక్తి భావనను పెంపొందించేలా మహనీయుడు బంకిం చంద్ర ఛటర్జీ వందేమాతరం గీతాన్ని రచించారని రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు వందేమాతరం సామూహిక గీతాలాపన 150వ వార్షికోత్సవం సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన గీతాలాపన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వీరారెడ్డి మాట్లాడుతూ వందేమాతరం గేయంలోని ప్రతి పదం దేశభక్తి భావనతో నిండి ఉందని, భారతదేశం ఒకటే అని గర్వంగా ప్రకటించే ఈ గేయం దేశ ప్రజల ఐక్యతకు ప్రతీక అన్నారు. స్వాతంత్ర్య సమరయోధులకు ఇది ఓ ప్రేరణగా నిలిచిందని, ఆనాటి మహనీయులు ప్రజల్లో చైతన్యం రేపేందుకు దేశభక్తి గీతాలను వినిపించేవారన్నారు. వందేమాతరం గేయం కూడా అలాంటి అజరామరమైన గీతాలలో ఒకటి అన్నారు. ప్రతిరోజూ పాఠశాలల్లో వందేమాతరం గేయాన్ని ఆలపించడం



ద్వారా విద్యార్థుల్లో దేశభక్తి, క్రమశిక్షణ, ఐక్యత వంటి విలువలు బలపడతాయని పేర్కొన్నారు. దేశ చరిత్రలో ఈ గేయానికి విశిష్టమైన ప్రాధాన్యత ఉందని తెలిపారు. కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈ.డి. శ్యామ్ సుందర్, కలెక్టరేట్ ఏవో జగన్మోహన్ ప్రసాద్, సివిల్ సప్లై అధికారి రోజా రాణి, అలాగే వివిధ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.




# స్వాతంత్ర ఉద్యమ చైతన్య దీపిక

మోత్కూర్ నవంబర్ 7 ప్రభాతవార్త



వందేమాతర గీతం స్వాతంత్రోద్యమానికి చైతన్య దీపిక లాగా ఉద్యమ స్ఫూర్తిని రగిలించిందని ప్రధానోపాధ్యాయులు గోపాల్ రెడ్డి అన్నారు. వందేమాతర గీతం రచించి 150 సంవత్సరాలు అయిన సందర్భంగా శుక్రవారం మోత్కూరున్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందేమాతర గీతం చైతన్య నినాదనంగా నాటి స్వాతంత్రోద్యమానికి దిక్సూచిగా నిలిచిందని అన్నారు. వందేమాతరం గీతరచయిత బంకింగ్ చంద్ర ఛటర్జీ గురించిన జీవిత విశేషాలను వందేమాతర గీతం గొప్పతనాన్ని తెలియజేసారు. కేంద్ర ప్రభుత్వం ఆదేశాల ప్రకారం ఉదయం 10 గంటలకు ఉపాధ్యాయులు విద్యార్థులు వందేమాతర గీతాన్ని ఆలపించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉమామహేశ్వర ఆలయంలో... పార్వతి దేవి పున: ప్రతిష్ట మహోత్సవాలు





బీబీనగర్, నవంబర్ 7 ప్రభాతవార్త: మండల పరిధిలోని మహదేవపురం గ్రామంలో గల అక్కన్న మాదన్నలు నిర్మించిన రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయం, ఉమామహేశ్వర ఆలయాల్లో పార్వతి అమ్మవారు, గణపతి, సుబ్రహ్మణ్య స్వామి, వీరభద్ర, నంది, సింహం, బలిపీఠం, ప్రతిష్ట మహోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం గణపతి పూజ తో ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. మహన్యాస పూర్వక ఏకాదశి, రుద్రాభిషేకం, కళా వహరోహణం, ఆచార్య ఋత్విక్ వర్ణన కార్యక్రమాలు వేద పండితులు శ్రీ పాలెపు రామకృష్ణ శర్మ, శ్రీమన్నారాయణ చార్యులు, శ్రీ జై శ్రీరామ్ నా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. 8వ తేదీ శనివారం స్వస్తి పుణ్యాహవాచనము, రక్షాబంధనం, యాగశాల ప్రవేశం, నవగ్రహ వాస్తు, యాగిని క్షేత్రపాలక కలశ పూజ, అగ్ని ప్రతిష్ట, వండి పారాయణం పూజలు నిర్వహించనున్నారు. ఆదివారం 9వ తేదీ స్థాపిత దేవతా పూజ, మూల మంత్ర హోవనాలు, మహలింగార్చన, శిలాన్యాసం నిర్వహించనున్నారు. సోమవారం 10వ తేదీ పునర్వసు నక్షత్ర కన్యా లగ్న సుముహూర్తమున యంత్రస్థాపన, బలి హరణం, పూర్ణాహుతి, నేత్రో నీలన్మము, కలశ ఉద్వాసన, ప్రాణ ప్రతిష్ట, కుంభాభిషేకం, ఉమామహేశ్వర స్వామి కళ్యాణం అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ కవాడపు శివారెడ్డి తెలిపారు. ప్రతిష్ట మహోత్సవాల్లో హంపి పీఠాధిపతి జగద్గురువులు ఆది శంకరాచార్యులు శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతి స్వామి పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవో రుద్ర వెంకటేశం మాజీ చైర్మన్ దండెం అనిత ప్రభాకర్, విగ్రహ దాతలు తంతరపల్లి సులోచన రామచందర్ గౌడ్, ఆకుల ప్రసన్న శ్రీనివాస్, ప్రతిష్టా దాతలు అర్చన హృదయ కుమార్ రెడ్డి, సరిత అగర్వాల్ పంకజ్ అగర్వాల్, రమ్యా రెడ్డి, అభిలాష్ రెడ్డి, రాజ్యలక్ష్మి వేణుగోపాల్, సహాయ కమిషనర్ కె భాస్కర్, ధర్మకర్తలు కందాడి రమణమ్మ బాల్ రెడ్డి, దండెం రవీందర్, గాండ్ల నగేష్, టీజీ జస్వంత్ సింగ్, మునిగళ్ళ కొండల్, భాస్కర్ రెడ్డి తదితరులు ఉన్నారు. భట్టుగూడెం లో నేటి నుండి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం... మండలంలోని బట్టుగూడెం గ్రామంలో శ్రీ సీతారామ లక్ష్మణ సమేత, షిరిడి సాయిబాబా దేవాలయ ప్రాంగణాల్లో నేటి నుండి శివలింగం, మహా నంది విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు కాటేపల్లి ఆంజనేయులు తెలిపారు. నేటి నుండి పదవ తేదీ వరకు ప్రతిష్ట మహోత్సవాలు వేద పండితులచే నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. నేడు గణపతి పూజతో మొదలై 10వ తేదీన శివలింగ, గణపతి, నంది, జంట నాగుల విగ్రహ ప్రతిష్ట, బలిహరణం, పూర్ణహుతి, మంగళహారలతో ప్రతిష్ట మహోత్సవాలు ముగియ నున్నట్లు తెలిపారు. ప్రతిష్ట మహోత్సవాల అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించ నున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# జనావాసాల మధ్య మద్యం షాపులు వద్దు

జిల్లా రెవెన్యూ అధికారికి, ఎక్సైజ్ సూపరిండెంటు కు ఫిర్యాదు



**మోత్కూర్ నవంబర్ 7 ప్రభాతవార్త** మోత్కూర్ పట్టణ ప్రాంతంలో జనావాసాల మధ్య షాపులు ఏర్పాటు చేయవద్దని మోత్కూర్ పట్టణ ప్రజలు శుక్రవారం జిల్లా రెవెన్యూ అధికారికి, జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ కు వినతి పత్రం అందజేశారు. మోత్కూర్ పట్టణంలో జనావాసాల మధ్య మద్యం షాపులు ఏర్పాటు చేయడం వల్ల పట్టణ ప్రజలకు, విద్యార్థిని విద్యార్థులకు, మహిళలకు తీవ్ర ఆటంకులు ఏర్పడుతున్నాయని రోడ్లపైనే విచ్చలవిడిగా తాగి మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారని, మోత్కూర్ పట్టణ ప్రముఖులుఫిర్యాదు చేశారు. పట్టణ ప్రముఖులు విలేకరులతో మాట్లాడుతూ విద్యాలయాలకు వెళ్లే విద్యార్థులు వేధిస్తూ కళాశాలకు వెళ్లే దారిలో ఉండటం వలన విద్యార్థుల మధ్యమానికి బానిస అయ్యే అవకాశం ఉందని వారు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో గుం డగోని రామచంద్ర గౌడ్, కలి మేలు నరసయ్య, బుర్ర శ్రీను, మందుల సురేష్, ఎడ్ల నరేష్, గుండు శీను, బీసు మధు, ఉప్పలయ్య, శేఖర్ ఆచారి, తదితరులు పాల్గొన్నారు.

# బునాది గాని పనులను అడ్డుకున్న రైతులు

**మోత్కూర్ నవంబర్ 7 ప్రభాతవార్త** ఆరెగూడెం గ్రామంలో పునాది గాని కాలువ పనులను చేయకుండా రైతులు శుక్రవారం అడ్డుకున్నారు. గతంలో కల్వర్టు నిర్మాణం చేస్తామని చెప్పి ఇంతవరకు కల్వర్టు నిర్మించలేదని రైతుల ఆరోపిస్తూ నిర్మాణ పనులను అడ్డుకున్నారు. రైతులు దాదాపు 30 మంది ఒక వైపు నుండి మరో వైపు కు వెళ్లాలంటే కల్వర్టు దాటు వెళ్ళాలి అలాంటి పరిస్థితుల్లో కల్వర్టు నిర్మించకపోవడంతో దాదాపు రెండు కిలోమీటర్లు దూరం రైతుల నడవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని రైతుల ఆరోపించారు. దయచేసి మధ్యలో అవకాశం ఉంటే రెండు కల్వర్టులు లేదా ఒక కల్వర్టు కానీ నిర్మించాలని ఈరోజు బుణ్యదిగాని కలవ పనులను రైతులు అడ్డుకున్నారు. రైతుల బాధలను అర్థం చేసుకొని కల్వర్టు పనులు నిర్మించాలని కోరారు. ఈ కార్య క్రమంలో రైతులు గజ్జి గంగయ్య కన్నబోయిన మల్లేష్ కొంత మల్లారెడ్డి గజ్జి మల్లేష్, కోనతం మహేందర్ రెడ్డి, కన్నబోయిన కృష్ణ, కన్నబోయిన పరమేష్, గజ్జి రాములు, కొనతం చెన్నారెడ్డి, మొదలగు వారు పాల్గొన్నారు



# గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

మండల పశువైద్యాధికారి డాక్టర్ యాకుబ్



గుండాల ,నవంబర్ 7 ప్రభాతవార్త : మండలంలోని రైతులందరూ తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించుకోవాలని గుండాల మండల పశువైద్యాధికారి డాక్టర్ యాకుబ్ పిలుపునిచ్చారు. శుక్రవారం రామారం గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత టీకాల కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ, ఈ వ్యాధి పశువుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని, టీకా తీసుకోవడం ద్వారా పశువులు రక్షణ పొందుతాయని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పశువులకు సమయానుసారం టీకాలు వేయించుకోవాలని కోరారు. సీజనల్ వ్యాధుల నుంచి పశువులను రక్షించడానికి ఇది అత్యంత కీలకమని డాక్టర్ యాకుబ్ సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రామారం గ్రామ పరిధిలో మొత్తం 159 పశువులకు టీకాలు వేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెరిటేజ్ పాల సెంటర్ చైర్మన్ అండెం రాంరెడ్డి, వెటర్నరీ అసిస్టెంట్ రాజు, గోపాలమిత్రులు వంగూరి గోవింద్, కిష్టయ్య, నరేష్, శ్రీను స్థానిక రైతులు పాల్గొన్నారు.

# జాతీయ గీతం వందేమాతరానికి 150 సంవత్సరాలు పూర్తి

గుండాల ఎస్సై తేజం రెడ్డి

**గుండాల, నవంబర్ 7 ప్రభాతవార్త :** వందేమాతరం గీతం రాసి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా గుండాల మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుండాల ఎస్సై ఎం. తేజం రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులు, సిబ్బందితో కలిసి సామూహిక వందేమాతరం గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా ఎస్సై తేజం రెడ్డి మాట్లాడుతూవందేమాతరం కేవలం గీతం కాదు, అది దేశభక్తికి, జాతి స్ఫూర్తికి ప్రతీక అన్నారు. 150 సంవత్సరాలు గడిచిన ఈ గీతం మనలోని దేశప్రేమను మేల్కొలిపిందని, యువత దేశ రక్షణ, అభివృద్ధి కోసం ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యలను వెంటనే

## పరిష్కరించాలి డబ్బికార్ మల్లేష్

మిర్యాలగూడ. నవంబర్ 7 ప్రభాత వార్త

మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేష్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు కనీస సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కార్మికులకు అవసరమైన యూనిఫామ్, సబ్బులు, నూనె, చెప్పులు అందజేయాలన్నారు. పారిశుధ్య కార్మికుల ఆరోగ్యాలను కాపాడేందుకు ప్రతి రోజు బెల్లం ఇవ్వాలని కోరారు. నెలకొకసారి కార్మికులకు మెడికల్ చెకప్ లు చేయాలన్నారు. పెండింగ్ లో ఉన్న పీఎఫ్ వెంటనే కార్మికుల ఖాతాలో జమ చేయాలన్నారు. ప్రతి శని, ఆదివారాల్లో ఒక పూట పని చేయించుకుంటున్నారని,అలా కాకుండా సెలవు రోజు పూర్తిగా ఇవ్వాలని కోరారు. కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. స్పందించిన కమిషనర్ శ్రీనివాస్



డిసెంబర్ 15 నాటికి ఎంఎల్ఏ, సబ్ కలెక్టర్ అధ్వర్యంలో మెటీరియల్ అందజేస్తామన్నారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, జిల్లా నాయకులు తిరుపతి రామ్మూర్తి, ఎం సి పి ఐ యు రాష్ట్ర నాయకులు వస్కుల మట్టయ్య, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు వెంకన్న, మోహన్, ఎల్లయ్య, ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.




# టీం సేవల పై అవగాహన

మిర్యాలగూడ. నవంబర్ 7 ప్రభాతవార్త



విద్యార్థులు యువతులు మహిళల సంరక్షణ కోసం షీ టీం పోలీసులు అందిస్తున్న సేవల పై అవగాహన కలిగి ఉండాలని ఏ ఎస్ ఐ తబిత అన్నారు.జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు శుక్రవారం పట్టణంలోని మూగ చెవిటి బాల బాలికల జూనియర్ కళాశాలలో షీ టీం సేవల గురించి అవగాహన కల్పించారు. శారీరక మానసిక వేధింపులతో పాటు సోషల్ మీడియా వేధింపుల పై డయల్ 100 కి పిర్యాదు చేయాలని సూచించారు. గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాల వినియోగానికి దూరంగా ఉండాలని, అలాంటివాటి సరఫరా విక్రయాల సమాచారం పోలీసులకు తెలియ పర్చాలని కోరారు.బాధితుల వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

# ఘనంగా వందేమాతరం గేయాలాపన

మిర్యాలగూడ నవంబర్ 7 ప్రభాతవార్త



వందేమాతరం గీతం రచించి శుక్రవారం నాటికి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వందేమాతరం గేయాలాపన మిర్యాలగూడ డివిజన్ లో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలలో, కళాశాలలో, అంగన్వాడి కేంద్రాల్లో, ప్రభుత్వ కార్యాలయాలలో స్వచ్ఛంద సంస్థల కార్యాలయాలలో



వందేమాతరం గేయాలాపన చేశారు. సబ్ కలెక్టర్ కార్యాలయంలో డి ఏ ఓ శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో గేయాలాపన చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మిర్యాలగూడ ఎంపీడీవో కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ జూలకంటి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో వందేమాతరం గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శేషగిరి శర్మ, ఎంపీ ఓ మాతంగి రమేష్, పి ఆర్ ఏ ఈ వరలక్ష్మి కృ. కార్యాలయ సూపరెంట్ పి కర్ణాకర్ రావు. ఏపీఎం గుంటి దిలీప్ కుమార్, ఏఈఓ రమేష్ నాయక్, ఈసీ కళావతి, టిఏలు పురుషోత్తం,రేణుక, రాజేశ్వరి, సిబ్బంది నారాయణ దాస్ మణికంఠ, పృథ్వి శ్రీనివాస్ చారి. పాల్గొన్నారు.

# ట్రాక్టర్ ధాన్యం ట్రాక్టర్ ని ఢీ కొట్టిన లారీ

మిర్యాలగూడ. నవంబర్ 7 ప్రభాతవార్త



ధాన్యం ట్రాక్టర్ ని లారీ ఢీ కొట్టిన ఘటన శుక్రవారం మిర్యాలగూడ మండలం అవంతి పురం వ్యవసాయ మార్కెట్ సమీపంలో చోటు చేసుకుంది. మిర్యాలగూడ రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల గ్రామానికి చెందిన పోరెడ్డి అప్పి రెడ్డి తన పొలంలో కోసిన వరి ధాన్యాన్ని మిర్యాలగూడలోని ఓ మిల్లులో అమ్మేందుకు సొంత ట్రాక్టర్ లో తీసుకొస్తున్నాడు. అవంతిపురం వ్యవసాయ మార్కెట్ వద్దకి రాగానే మార్కెట్ యార్డ్ లోకి వెళ్లేందుకు ధాన్యం లోడుతో వేగంగా వచ్చిన లారీ అప్పి రెడ్డి ట్రాక్టర్ ని ఢీ బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ట్రాక్టర్ ఇంజిన్ భాగం దెబ్బతినడంతో పాటు ట్రాక్టర్లో ఉన్న ధాన్యం రోడ్డు పై చల్లా చెదురుగా పడింది. ట్రాక్టర్ డ్రైవింగ్ చేస్తున్న అప్పి రెడ్డికి గాయాలయ్యాయి. ట్రాక్టర్ యజమాని పిర్యాదు మేరకు లారీ డ్రైవర్ శ్రీ రాములు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మిర్యాలగూడ గ్రామీణ ఎస్సై లక్ష్మయ్య తెలిపారు.

# పేద విద్యార్థుల చదువు అస్తవ్యస్థం

## ఎస్ ఎఫ్ ఐ

మిర్యాలగూడ, నవంబర్ 7 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాల వల్ల తెలంగాణ రాష్ట్రములో పేద మధ్య తరగతి వర్గాల విద్యార్థుల చదువు అస్తవ్యస్థంగా మారుతుంది అని ఎస్ ఎఫ్ ఐ రాష్ట్రకమిటీ సభ్యులు కుర్ర సైదా నాయక్ అన్నారు. ఫీజు రీ ఎంబెర్స్ మెంట్ బకాయిల విడుదలలో ప్రభుత్వ మొండి వైఖరి నిరసిస్తూ శుక్రవారం ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట పుస్తకాలు చదువుతూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సైదా నాయక్ మాట్లాడుతూ వారం రోజులుగా డిగ్రీ పీజీ బీఫార్మసీ బీటెక్ కాలేజీలు స్కాలర్షిప్ బకాయిలు చెల్లించాలని కళాశాలలు మూసి వేసి నా ప్రభుత్వం స్పందించక పోవడం సిగ్గు చేటు అన్నారు. స్కాలర్ షిప్ల పై ఆధారపడి చదువు తున్న ఎస్సీ ఎస్టీ బీసీ



మైనారిటీ విద్యార్థుల చదువులు రోడ్డుపాలయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. పరీక్షల ప్రాధాన్యత గుర్తించి తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నల్లగొండ జిల్లా కమిటీ సభ్యులు మూడవత్ జగన్ నాయక్, జగదీష్ వీరన్న ఎల్ హెచ్ పి ఎస్ రవీందర్, ఎస్ఎఫ్ఐ నాయకులు బన్నీ, సుభాష్, వెంకటేష్,చింటూ, చంటి,చరణ్, గోపి మహేష్ తదితరులు పాల్గొన్నారు

# కొనసాగుతున్న బిసి గురుకుల

## పాఠశాలల జిల్లా స్థాయి క్రీడలు

మిర్యాలగూడ, నవంబర్ 7. ప్రభాతవార్త:



స్కూల్ ఫెడరేషన్ గేమ్స్ ఆఫ్ ఇండియా క్రీడలలో భాగంగా బీసీ గురుకుల పాఠశాలల జిల్లా స్థాయి క్రీడల పోటీలు మిర్యాలగూడ మండలం లోని శ్రీనివాస్ నగర్ పాఠశాలలో కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఉమాదేవి మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలోని 14 పాఠశాలకు చెందిన విద్యార్థినిలు అండర్ 14 అండర్ 17 విభాగాలలో వివిధ క్రీడాంశాలలో తమ ప్రతిభను చాటుతున్నట్లు తెలిపారు. శుక్రవారం జరిగిన క్రీడల్లో పరుగు పందెంలో 1500 మీటర్లు 800 మీటర్ల విభాగాలలో తుమ్మడం పాఠశాలకు చెందిన టీ. భార్గవి ప్రథమ స్థానంలో నిలిచినట్లు తెలిపారు. అదే విధంగా చదరంగం పోటీ తుది పోరులో దేవరకొండ గురుకుల బాలికల పాఠశాలకు చెందిన రిషిత విజేతగా నిలిచారని, ఖోఖో విభాగంలో తుది పోరులో మునుగోడు న్యూ నల్గొండ జట్లు తలపడుతున్నట్లు, వాలీబాల్ విభాగంలో చందుపట్ల & తుమ్మడం గురుకుల పాఠశాలల మధ్య మూడి పోరు జరుగుతున్నట్లు ఆమె తెలిపారు. ఈనెల 8న క్రీడలు ముగుస్తాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పీడీలు శ్రీనివాసరావు, భాస్కర్, నాగలక్ష్మి కృ,రజిత, సునీత పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు

## తాటి పెల్లి గురుకుల విద్యార్థిని ఎంపిక

మల్యాల, ప్రభాత వార్త



ఇటీవల హన్మాజీపేట లో జరిగిన ఎస్.జి.ఎఫ్. ఉమ్మడి కరీంనగర్ అండర్ 17 కబడ్డీ బాలికల విభాగంలో ప్రతిభ కనబరిచిఈనెల 8వ తేదీ నుండి 10వ తేదీ వరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక లో జరిగే రాష్ట్ర స్థాయి పాఠశాలల అండర్ 17 కబడ్డి పోటీలకు మల్యాల మండలం తాటి పెల్లి గురుకుల పాఠశాల కు చెందిన మనిషా అనే విద్యార్థి ఎంపికైనట్లు ప్రిన్సిపల్ మానస ,పి.ఇ.టి.మధులిక తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం పాఠశాల ప్రిన్సిపాల్ , ఉపాధ్యాయులు, ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి కి ఎంపికైన మనీషాను అభినందించారు.

# విద్యార్థుల ఆధ్వర్యంలో

## వందేమాతరం గీతాలాపన

మల్యాల , ప్రభాత వార్త

మల్యాల మండలం కేంద్రంలో ని బ్లాక్ చౌరస్తా వద్ద శుక్రవారం మల్యాల సిఐ నీలం రవి,ఎస్ఐ నరేష్ కుమార్ ఆధ్వర్యంలో 150 వ జాతీయ వందేమాతరం పూర్తి చేసుకున్న సందర్భంగా వందేమాతరం గీతాలాపన కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులతో పాటు స్థానిక ప్రజలు కలిసి జాతీయ వందేమాతరం గీతా లాపన చేశారు, అంతేకాకుండా స్థానిక గ్రామపంచాయతీ వద్ద, మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల తోపాటు కార్యా



లయాలలో కూడా గీతాలాపన కార్యక్రమాన్ని నిర్వహించారు

# క్విజ్, వ్యాసరచన, వకృత్వ పోటీల విజేతలకు సర్టిఫికెట్లు అందజేత

*నేరేడుచర్ల నవంబర్ 7 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మండలం పెంచికల్ దిన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టి షాట్ తెలంగాణ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించి క్విజ్, వ్యాసరచన, వకృత్వ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు తాహసిల్దార్ సురగి సైదులు, మండల విద్యాధికారి పుట్లూరి సత్యనారాయణ రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు ఎల్ శ్రీనివాసరావు లు సర్టిఫికెట్లను అందజేశారు, క్విజ్ పోటీలలో మొదటి స్థానం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దిర్సించర్ల విద్యార్థులు,ద్వితీయ స్థానం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల విద్యార్థులు, తృతీయ స్థానం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెంచికల్ దీన్నె విద్యార్థులు,వ్యాసరచన



పోటీలలో మొదటి స్థానం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దిర్సించర్ల విద్యార్థిని పంగ లోహిత ద్వితీయ స్థానం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెంచికల్ దీన్నె విద్యార్థిని జి పూజిత, తృతీయ స్థానంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల విద్యార్థిని పి చందన,ఉపన్యాస పోటీలలో మొదటి స్థానం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెంచికల్ దీన్నె విద్యార్థి ఎస్ శివమణి . ద్వితీయ స్థానం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దిర్సించర్ల విద్యార్థి ఎం మణికంతృతీయ స్థానంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్లకు చెందిన విద్యార్థిని కె అక్షర దీపిక లు సాధించగా సర్టిఫికెట్లను అందజేశారు, ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలలో పాల్గొననున్నారు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు ఎస్ అనిల్ కుమార్, కే సైదులు, వి శ్రీనివాసరావు, కట్టా వెంకటేశ్వరరావు, రాఘవరెడ్డి, లక్ష్మీ నరసింహారావు, ఆర్ మానస పాఠశాల సిబ్బంది, వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## ఘనంగా లలితా సహస్ర నామ పారాయణములు

*మేళ్ళచెర్వు నవంబర్ 07 ప్రభాత వా*



స్థానిక శ్రీ దుర్గాదేవి ఆలయములో శుక్రవారం కార్తీక మాసోత్సవ కార్యక్రమాలలో భాగంగా శ్రీ లలితా సహస్ర నామ పారాయణములు, సామూహిక సహస్రనామ కుంకుమార్చనలు అభిషేకములు దీప ప్రార్థనలు ఘనంగా జరిగాయి. శ్రీగోదా భూనీళ సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి, శ్రీ అయ్యప్ప స్వామి, శ్రీ షిరిడి సాయి బాబా, శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీకళ్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రియా నగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీ కోదండరామ స్వామి, శ్రీకృష్ణాఆలయం, శ్రీ విజయ గణపతి ఆలయాలలో కార్తీక మాసోత్సవ కార్యక్రమాలలో భాగంగా ఆకాశ దీపోత్సవములు అభిషేకములు, అర్చనలు, మంగళ హారతులు, దీప ప్రార్ధనలు గోమాతకు పూజలు దైవ నామ స్మరణ భజనలు, గుడి సేవలు, అన్న ప్రసాద వితరణ అనేక ఆరాధనలు, విశేష పూజలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కార్య నిర్వహణాధికారి : నాగెళ్ళ శంభి రెడ్డి, చైర్మన్ చాగంరెడ్డి శంబిరెడ్డి, కొంకపాక రాధాకృష్ణమూర్తి శర్మ, శివ విష్ణు వర్ధన శర్మ, శివ ధనుంజయ శర్మ, సాయి మహేష్ శర్మ, యాతవాకిళ్ళ భానుకిరణ్ శర్మ, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, భట్టర్ శేషు, స్వర్ణయాజి వెంకటనారాయణ, వామదేవ శివాచార్య, మారేపల్లి పవన్ కుమారాచార్యులు, కూర్రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహా రెడ్డి, తో పాటు అధిక సంఖ్యాలు భక్తులు పాల్గొన్నారు.

## వెంకట్రాంపురం లో మహా సిమెంట్ వాటర్ ప్లాంట్ ప్రారంభం

*మేళ్లచెరువు నవంబర్ 7 ప్రభాతవా*



మ్తండలం లోని వెంకట్రాంపురం గ్రామంలో 7 లక్షల 10 వేల రూపాయలతో సీ ఎస్ ఆర్ నిధులతో మై హోమ్ ఇండస్ట్రీస్ మహా సిమెంట్ వారు నిర్మించిన నూతన వాటర్ ప్లాంట్ ను శుక్రవారం ప్లాంట్ హెడ్ నందనమూడి శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ వెంకట్రాంపురం గ్రామ అభివృద్ధికి ఎల్లప్పుడూ సహాయ సహకారములు అందిస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ శ్రీరామ్, పంచాయతీరాజ్ ఏఈ చింతలచెరువు గోపి ,గ్రామ కార్యదర్శి ఆకాశపు పవన్ కుమార్ తోపాటు గ్రామ పెద్దలు మండల స్థాయి ముఖ్యులు పరిశ్రమ అధికారులు ,గ్రామ ప్రజలు , గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

## జిల్లాలో ముమ్మరంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

*నేరేడుచర్ల నవంబర్ 7 ప్రభాతవా*

సూర్యాపేట జిల్లాలో పశువులకు ముమ్మరంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేస్తున్నట్లు జిల్లా పశువైద్యాధికారి దామచర్ల శ్రీనివాసరావు తెలిపారు, ఆయన గురువారం నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని రామాపురంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 15 వరకు వేయనున్న గాలికుంటు వ్యాధి నివారణ టీకాల ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు, టీకాలు వేసే గ్రామాలలో రైతులకు ఒకరోజు ముందుగా టాం టాం ద్వారా సమాచారం ద్వారా ఇస్తున్నట్లు తెలిపారు, నేరేడుచర్ల మండలంలో నాలుగు బృందాలుగా ఏర్పడి అన్ని గ్రామాల్లో పశువులకు టీకాలు సిబ్బంది మహమ్మద్ ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు వేస్తున్నట్లు వెల్లడించారు, ఈ కార్యక్రమంలో సహాయ సంచాలకులు కందుల సత్యనారాయణ, ఎల్ ఎస్ ఏ దుర్గ భవాని, సిబ్బంది మహమ్మద్ ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు

## 9 న బ్రాహ్మణ కార్తీకమాస వన సమారాధన

*హుజూర్ నగర్ టౌన్, నవంబర్ 7, ప్రభాతవార్త*

:హుజూర్ నగర్ నియోజక వర్గ బ్రాహ్మణ వన సమారాధన కార్యక్రమం ఈ నెల 9న నిర్వ హించేందుకు బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు నారపరాజు వెంకటేశ్వరరావు అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన సంఘ సమావేశంలో నిర్ణయించారు. ఈ సందర్భంగా బ్రాహ్మణ సంఘ నాయకులు మాట్లాడుతూ నవం బర్ 9 న ఆదివారం హుజూర్ నగర్ పట్టణ పరిధి లోని కల్వ కోలను ప్రసాదు సోదరులకు చెందిన మామిడి తోటలో నిర్వహించే నియోజకవర్గస్థాయి ఏడు మండలాల కార్తీక వన సమారాధన, సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం కార్యక్రమాల్లో బ్రాహ్మణ సామా జికవర్గ బంధుమిత్రులందరూ పాల్గొనాలని వారు పిలుపు ని చ్చారు. కార్యక్రమంలో భాగం గా పిల్లలకు ఆటల పోటీలు పెద్దలకు సన్మానములు ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతు లు అందజేస్తామన్నారు. ఈ సమావేశంలో బ్రాహ్మణ సేవా సం ఘం ప్రధాన కార్యదర్శి ధూళిపా ల రామకృష్ణ ప్రసాద్, సహాయ కార్యదర్శులు పులిజాల రమణ, ముడుంబ వెంకట ప్రసాద్, బొబ్బిళ్ల పాటి శేషగిరి రావు, కోశాధికారి భువనగిరి శ్యామ సుందర్, సంఘ సభ్యులు ఇతర బ్రాహ్మణ పెద్దలు పాల్గొన్నారు.

## విద్యార్థులు శాస్త్రీయ, వైజ్ఞానిక అవగాహన అవసరం



*హుజూర్ నగర్ టౌన్, నవంబర్ 07, ప్రభాతవార్త :*

విద్యార్థులకు చదువులో భాగంగా శాస్త్రీయ వైజ్ఞానిక అవగాహన ఎంతో అవసరమని ఎంఈఓ భూక్య సైదా నాయక్ అన్నారు. శుక్ర వారం హుజూర్ నగర్ పట్టణం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ల స్థాయి చెకుముకి 2025 పోటీల ప్రశ్న పత్రాన్ని ఇన్చార్జి ప్రధానోపాధ్యా యులు మహబూబ్ జాని తో కలిసి సంయుక్తంగా ప్రారంభించి న సందర్భంగా ఆయన మాట్లా డుతూ సమాజంలో సమూల మార్పులకు రేపటి భవిష్యత్తుకు అనేక ఆవిష్కరణలకు మూలం గా మారాలని విద్యార్థు లను చైతన్య పరిచారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల ఉపాధ్యాయు లు సిరికొండ వెంకటయ్య, వేము ల శ్రీనివాస్ జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి కలకుంట్ల సైదులు విద్యా ర్థులు పాల్గొన్నా రు.




## ఘనంగా వందేమాతరం 150 సంవత్సరాల సంబరాలు



*నేరేడుచర్ల నవంబర్ 7 ప్రభాతవార్త*

వందేమాతరం గేయం150 సంవత్సరాల సంబరాలను నేరడచర్లలో ఘనంగా జరుపుకున్నారు, ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోవందేమాతరం గేయాన్ని రాసిన బంకిన్ చంద్ర చటర్జీ కి ఘనంగా నివాళులర్పించి వందేమాతరం గేయాన్ని ఆలపించారు ఈ కార్యక్రమాల లో నేరేడుచర్ల ఎస్ ఐ రవీందర్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, ఇంపాక్ట్ డైరెక్టర్ వీరవల్లి శ్రీలత కోటేశ్వరరావు, ప్రభుత్వ జూనియర్ కళాశాలఇన్ చార్జ్ ప్రిన్సిపాల్ పి.వెంకటరమణ డాక్టర్ మద్దిమడుగు సైదులు, కే లక్ష్మీ నరసింహారావు, పోలే వెన్నెల,సి.హెచ్.వెంకన్న, జి.సునీత, యన్.నరసింహచారి,సి.హెచ్.నరేందర్, యం.గణేష్, జి.వీరు, వి.వీరేష్ అధ్యాపకేతరులు బి. అన్వేష్, జాన్ ఆఫ్ ఖాన్, పోలీస్ సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## విశేష అలంకరణలో దర్శనమిచ్చిన విజయదుర్గ

*నేరేడుచర్ల నవంబర్ 3 ప్రభాతవా*

శ్రీ విజయ దుర్గ ఆలయంలో కార్తీకమాసం శుక్రవారం విశేష అలంకరణలో అమ్మవారు దర్శనమిచ్చారు, ఆలయ పూజారి మొలు గు శ్రీనివాసచార్యులు ఆధ్వర్యంలో పూలమాలలతో వివిధ రకాలపూలతో ప్రత్యేక వస్త్రాలతో అలంకరించి ప్రత్యేక పూజ కార్యక్ర మాలను నిర్వహిం చారు, కార్తీక మాసం శుక్రవారం విశేష అలంకరణలో దర్శనమి చ్చిన అమ్మవారిని అత్యధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసి ఏర్పాట్లను పర్యవేక్షి ంచారు

## కల్లుగీత పనివారల సమస్యలు పరిష్కరించాలి



*హుజూర్ నగర్ టౌన్, నవంబర్ 7, ప్రభాతవార్త :*

కల్లుగీత పని వార్ల సంఘం సమస్యలు పరిష్క రించాలని జిల్లా కల్లు గీత పని వార్ల సంఘం కార్యదర్శి కొండ కోటయ్య, నియోజకవర్గ కల్లు గీ త పని వారల సంఘం బాధ్యులు పాలకూరి బాబు లు అన్నారు. శుక్రవారం హుజూర్ నగర్ ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయం ముందు తెలం గాణ గీత పని వార్ల సంఘం ఆధ్వర్యం లో ధ ర్నా నిర్వహించి ఎక్సైజ్ అధి కారులకు గీత కార్మికుల సమ స్యలపై వినతి పత్రం అందించా రు. రాష్ట్రంలో కల్లు గీత పనివార్లకు సంబంధించిన సమ స్యలను ప్రభుత్వం గుర్తించి పరిష్కరించాలని కోరారు. గీత కార్మికుడు ప్రమాదవ శాత్తు తాటి చెట్లపై నుంచి పడి వికలాంగులై న మరణించిన కేసులకు సంబం ధించి పెండింగ్ లో ఉన్న ఎక్స్ గ్రే షియా మొత్తం చెల్లించి వెంటనే పరిష్కరించాలని కోరారు. ఐదు లక్షల రూపాయ లు ఎక్స్ గ్రేషి యా ని రూ 10 లక్షలకు పెంచా లని కోరారు. అన్ని సహకార సంఘాలలో చెట్లు గీసే కార్మికు లందరికీ సంపూర్ణంగా సర్టిఫి కెట్స్ అందించడంతోపాటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అంద జేసేలా చూడాలన్నారు. కల్లుగీత పారిశ్రామిక ఆర్థిక సహకార కార్పొరేషన్ కు రూ 5వేల కోట్ల రూపాయలు కేటాయించాలని ప్రజాస్వామ్య పద్ధతిలో గీత కార్మిక సొసైటీలకు ఎన్నికలు నిర్వహించాలన్నారు. ఈ కార్య క్రమంలోరామన్న చెన్నగాని పెద్ద లింగ య్య, చెన్న గాని చిన్నసత్యనారాయణ, ఐల నారాయణ పాల్గొ న్నారు

## సెయింట్ జెకారియా స్కూల్లో ఫుడ్ ఫెస్టివల్



రాజాపేట, నవంబర్ 7, ప్రభాతవార్త:

రాజపేట మండలంలోని జాల సెయింట్ జకారియా హైస్కూల్ శుక్రవారం ఫుడ్ ఫెస్టివల్ ఘనంగా నిర్వహించారు. స్కూల్ కరస్పాండెంట్ బిషప్ జాన్ గొల్లపల్లి మాట్లాడుతూ చదువుతోపాటు విద్యార్థులకు ఆసక్తి ఉన్న రంగాలలో వారిని ప్రోత్సహించాలని ఉపాధ్యాయులకు తల్లి దండ్రులకు సూచించారు. విద్యార్థుల్లో లీడర్ షిప్ క్వాలిటీస్ పెంపొందించుకోవడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయన్నారు. వంట చేయడం అందరూ నేర్చుకోవాలన్నారు.నేడు స్విగ్గిలు ,జొమాటోలపై ఆధారపడుతూ ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారన్నారు. అందరికీ వంట వస్తే ఇంటి దగ్గరే ఆరోగ్యకరమైన వంటని చేసుకోవచ్చున్నారు. అనంతరం విద్యార్థులు ఏర్పాటు చేసిన స్టాల్స్ సందర్శించి వంటలను రుచి చూశారు.ఈ కార్యక్రమంలో అకాడమిక్ కోఆర్డినేటర్ మన్నె వినయ్ కుమార్ మాజీ సర్పంచ్ గుంటి మధుసూదన్ రెడ్డి, పి టి ఏ అధ్యక్షులు ఉమేష్ చారి కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు భగత్ సింగ్, యాకూబ్, నాగేందర్ రెడ్డి, నాగేశ్వర్, అశోక్, శ్రీనివాసు లు, కృష్ణబాయి, కళ్యాణి, శైలజ, పల్లవి, సౌజన్య, రమ్య, శిరీష తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు 41 రోజులపాటు అల్పాహారం

రాజాపేట, నవంబర్ 7, ప్రభాతవా



రాజాపేట మండల కేంద్రాన్ని చెందిన పుల్లూరు అనంతలక్ష్మి ఫౌండేషన్ చైర్మన్, ఎస్. వి. బిల్డర్స్ డెవలపర్స్ ఎండి పుల్లూరు ఉపేందర్ సూర్య కళ దంపతులు అయ్యప్ప మాల ధారణ భక్తులకు 41 రోజులపాటు అల్పాహారం నిర్వహించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. భార్గవ గురుస్వామి ఆశీస్సులతో పుల్లూరు ఉపేందర్ గురుస్వామి సైదాబాద్ చంపాపేట్ లోని ఎస్వీ ప్లీసెంట్ అపార్ట్మెంట్లో కార్యక్రమాన్ని ప్రారంభించారు.

## సోమేశ్వర ఆలయ మహాప్రదక్షిణను విజయవంతం చేయాలి

ఆలేరు, నవంబర్ 7,ప్రభాతవా



ఈనెల 10వ తేదీన ఆలేరు మండలంలోని కొలనుపాకలో నిర్వహించే శ్రీ చండీకాంబ సమేత సోమేశ్వర స్వామి దేవాలయం మహా ప్రదక్షిణ ఉదయం ఐదు గంటల 30 నిమిషాలకు నిర్వహిస్తున్నందున మహా ప్రదక్షిణలో భక్తులందరూ పాల్గొని విజయవంతం చేయాలని గ్రామ ప్రముఖులు పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని కొలనుపాకలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. యాదాద్రి గిరి ప్రదక్షిణ మాదిరిగా కొలనుపాక సోమేశ్వర స్వామి మహా ప్రదక్షిణ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు అనంతుల సోమిరెడ్డి, పాపకారి నరసింహారెడ్డి, ఆరె మల్లేష్ గౌడ్, అన్ రెడ్డి రఘుపతి రెడ్డి, మోత్కూరి ఐలయ్య, మద్ది కృపాకర్ రెడ్డి, మద్ది సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు

## నూతన సబ్ రేషన్ షాపులు ప్రారంభం

తుర్కపల్లి, నవంబర్ 7 ప్రభాతవా

మండలంలో రెండు నూతన రేషన్ సబ్ సెంటర్ లను ప్రారంభించినట్లు తాసిల్దార్ దేశ్యా నాయక్ అన్నారు.శుక్రవారం ములకలపల్లి రేషన్ షాపు నుండి ప్రతి నెల రెండు కిలోమీటర్ల దూరం వెళ్లి రేషన్ బియ్యం తీసుకోవడం ఇబ్బందిగా గుర్తించి జేతురామ్ తండాకు, గొల్లగూడెం రేషన్ షాప్ నుండి రామోజీ నాయక్ తండా వాసుల నిమిత్తం వారి తండాలో రేషన్ నూతన సబ్ సెంటర్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రఘురామారావు, రేషన్ డీలర్లు

## వందేమాతరం గీతంలో దేవస్థాన అర్చకులు



యాదగిరిగుట్ట, నవంబర్, 07,ప్రభాతవార్త:

యాదగిరిగుట్టపైన వందేమాతరం గీతాలాపన చేసారు, వందేమాతరం గీతాని రచ్చించబడి 150 సమత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా.ప్రభుత్వం వారు ఇచ్చిన ఉత్తర్వులను అనుసరించి శుక్రవారం ఉ. 10!!00 గం: లకు దేవస్థాన ప్రధాన కార్యాలయం వద్ద అధికారులు, సిబ్బంది, అర్చక పురోహితులు , భద్రత సిబ్బంది, సంస్కృత పాఠశాల విద్యార్థులు, భక్తులు సామూహిక వందేమాతరం గీతాలపన కార్యక్రమం పాల్గొన్నారు.

## జైశ్రీరామ్ ఫౌండేషన్ సాయం

రాజాపేట, నవంబర్ 7, ప్రభాతవార్త :

రాజాపేట గ్రామం అంబేద్కర్ నగర్ లో ఇటీవల మరణించిన పర్షి ఎల్లమ్మ కుటుంబనికి శుక్రవారం జై శ్రీరాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో (171వ ) 5000 ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమం లో దాచేపల్లి రాజు ,చెలమపల్లి లక్ష్మన్, దాచేపల్లి శ్రీనివాస్, సంగం మధు, సంగం వేణు,కోయ మధు,చింతల సాయి, గోళ్లేన సురేష్, చింతల దాసు, సత్తయ్య, రాములు, ముని,కుటుంబ సభ్యులు ,ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## దేశభక్తి, జాతీయ గౌరవానికి ప్రతీక వందేమాతర జాతీయ గీతం :



రాజాపేట, నవంబర్ 7, ప్రభాతవార్త :

దేశభక్తి, ఐక్యత, జాతీయ గౌరవానికి ప్రత్యేకగా వందేమాతర జాతీయ గీతం నిలిచిందని రాజపేట ఎస్సై అనిల్ కుమార్ అన్నారు. శుక్రవారం రాజపేట మండల కేంద్రంలో "వందే మాతరం" జాతీయ గీతం 150 సంవత్సరాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజపేట ఎస్సై అనిల్ కుమార్ మాట్లాడారు. "వందే మాతరం" గీతం మన స్వాతంత్ర్య పోరాటానికి ప్రేరణగా నిలిచిందని, ఈ గీతం భారత మాత పట్ల ఉన్న భక్తి, త్యాగం, దేశాభిమానానికి ప్రతీక అని తెలిపారు. ఈ వేడుకలు ప్రతి భారతీయునిలో దేశభక్తిని, ఐక్యతను, జాతీయ గౌరవాన్ని మరింత బలపరుస్తాయని అన్నారు.జాతీయ గీతం పట్ల గౌరవభావాన్ని పెంపొందించాలని, దేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. గ్రామపంచాయతీ కార్యదర్శి వెంకటేశం, మాజీ ఎంపీటీసీ దాచేపల్లి రాజు, రాజంపేట పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, జర్నలిస్టులు యువకులు వివిధ పార్టీల నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు. ఎంఈఓ చందా రమేష్ ఆధ్వర్యంలో అన్ని పాఠశాలల్లో జాతీయ గీతం ఆలపించారు. నమిల ప్రాథమిక పాఠశాల ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులు నమిల భారత్ కుమార్ గౌడ్ 150 ఏళ్ల జాతీయ గీత ప్రాశస్త్యాన్ని వివరించారు.

## సత్య సాయి 100వ, జన్మదిన వేడుకలు



రాజాపేట, నవంబర్ 7, ప్రభాతవార్త:

రాజపేట మండల కేంద్రంలో శ్రీ సత్యసాయిబాబా 100వ, జన్మదిన వేడుకలను ఘనంగా జరిపారు. శ్రీ సత్య సాయి బాబా ఆలయం నుండి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం గ్రామంలో ప్రధాన వీధులలో పల్లకి సేవ జరిగింది. రాజపేట సమితి భవనంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు, భజనలు అనంతరం తీర్థప్రసాద విచారణ చేశారు. ఈ కార్యక్రమంలో రాజపేట సత్యసాయి సేవా సమితి భక్తులతోపాటు నమిల, దూది వెంకటాపురం గ్రామాల సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు. ఇంటింటికి శ్రీ సత్య సాయి ఫోటో, ప్రసాదాన్ని విభూతి అందజేశారు.




## వందేమాతరం గీతం 150 సంవత్సరాల దినోత్సవం.




..ఆలేరు, నవంబర్ 7, ప్రభాతవా

ఆలేరు పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణ వందేమాతరం గీతంతో మార్మోగింది. వందేమాతరం గీతం 150 ఏళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు దాసరి మంజుల మాట్లాడుతూ.వందేమాతరం గీతం దేశభక్తికి ప్రతీక స్వాతంత్రోద్యమ నాయకుల త్యాగాలు విద్యార్థులకు స్ఫూర్తి కావాలి. క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగండి అని అన్నారు. డాక్టర్ పోరెడ్డి రంగయ్య దేశభక్తి గీతాలను ఆలపించి విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపగా, ఎన్సీసీ కమాండర్ దూడల వెంకటేష్ విద్యార్థులకు క్రమశిక్షణ, నిబద్ధత విలువలను వివరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వి. ఆంజనేయులు, డిప్యూటీ తహసీల్దార్ ప్రదీప్, ఉపాధ్యాయులు రావుల సత్యనారాయణ, పసుపులేటి నరేంద్రస్వామి, రెడ్డిపల్లి సైదులు, జ్యోతుల పరమేశ్వర్, జిట్టబోయిన సైదులు, శంకర్, మేఘరాజు, శ్రీధర్, స్వర్ణలత, హేమలత, జ్ఞానప్రసూన, రాధిక, రోహిణి, శోభ, మల్లేశం, కవిత తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలి




ఆలేరు, నవంబర్ 7, ప్రభాతవా

పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్.ఎఫ్.ఐ విద్యార్థులు శుక్రవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు కళ్ళకు గంతలు కట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎస్.ఎఫ్.ఐ ఆలేరు మండల కార్యదర్శి కాసుల నరేష్ మాట్లాడుతూ. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు ..8,300 కోట్లు స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ కారణంగా పేద, మధ్యతరగతి విద్యార్థులు చదువులు కొనసాగించలేక ఇబ్బందులు పడుతున్నారు. గత ప్రభుత్వాల నిరక్ష్యాన్ని ఈ ప్రభుత్వం కూడా కొనసాగిస్తోంది. ఇప్పటికైనా పద్ధతి మార్చుకొని విద్యారంగం అభివృద్ధికి కృషి చేయాలి" అని పేర్కొన్నారు. అలాగే ఆయన జిల్లా మంత్రులు, ప్రజాప్రతినిధులు విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరారు. వెంటనే చర్యలు తీసుకోకపోతే మంత్రుల ఇళ్లను ముట్టడిస్తాం అని హెచ్చరించారు. కళాశాలల్లో విద్యార్థులు సర్టిఫికెట్లు తీసుకునేందుకు వెళ్తే యాజమాన్యాలు డబ్బులు అడుగుతున్నాయని, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ మండల ఉపాధ్యక్షుడు మద్దెల సాయి గణేష్, సభ్యులు గోపగాని అభినవ్, చిలుకు సిద్దార్థ్, గుండ్రాజు విష్ణు వర్ధన్, మామిడాల సంపత్, నీల భరత్, చిన్నం పరుషం, కన్నాయ్ మణిదీప్, మహంకాళి సంజయ్, భూపతి బాలు, దొరగళ్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్లో గీతాలాపన

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)



వందేమాతరం గీతం ఆలపించటం అందరికీ దొరికిన మంచి అవకాశమని అదనపు కలెక్టర్ కె. సీతారామారావు అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో వందేమాతరం గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కె.సీతారామారావు పాల్గొని వందేమాతరం గీతాన్ని కలెక్టరేట్లోని ఉద్యోగస్తులందరితో ఆలపించారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ బంకించంద్ర చటర్జీ రచించిన వందేమాతరం గీతానికి నేటితో 150 సంవత్సరాలు పూర్తి అయ్యాయని, భారత స్వాతంత్ర ఉద్యమంలో కోట్ల మంది భారతీయుల్లో స్ఫూర్తి నింపి రణ నినాదంగా ఎంతగానో ఉపయోగపడిందని అన్నారు. బెంగాలీలో రచించిన ఈ గీతం తెలుగులో ఖిఖి భారతమాత నీకు వందనం, గలగల పారే ప్రవాహాలతో మలయ మారుతముల చల్లని గాలులతో, సస్యశ్యామలమైన దేశమా నీకు వందనాలు... " అని భారతదేశాన్ని కీర్తిస్తూ రచించారని, బెంగాల్ విభజన అయిన తర్వాత వందేమాతరం ఇంకా ప్రసిద్ధి చెందిందని, ఈ గీతం నేటికి కూడ అఖండ భారత దేశంలో ప్రతి ఒక్కరి నోట పలుకుతుండడం మన అదృష్టం అని అదనపు కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి నరసింహ, గిరిజన సంక్షేమ అధికారి శంకర్, స్త్రీ, శిశు సంక్షేమ అధికారి నరసింహారావు, కలెక్టరేట్ పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, కలెక్టరేట్ సూపరింటెంట్లు సాయి, శ్రీలత టీఎస్జీవోస్ జిల్లా సెక్రెటరీ దున్న శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట వార్త

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటిది

నాగారం నవంబర్ 7 ప్రభాత వార్త.



సీఎం రిలీఫ్ ఫండ్ పథకం పేదలకు వరం లాంటిదని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జాజుల వీరయ్య అన్నారు శుక్రవారం నాగారం మండల పరిధిలోని ఢీకొత్తపల్లి గ్రామానికి చెందిన ఎలమ కంటి వెంకటేష్ ఇటీవల ప్రమాదశాత్తు కాలు విరిగి చికిత్స పొందుతున్నారు ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు జాజుల వీరయ్య రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చొరవ తో తనకి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ 40 వేల రూపాయల చెక్కును అందజేశారు మాట్లాడుతూ గత రెండు నెలల కాలంలో కాంగ్రెస్ పార్టీ అనేక పథకాలు ప్రవేశపెట్టిందని సూచించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవరకొండ మల్లయ్య కొండం వెంకటేశ్వర్లు కన్నెబోయి న అంజయ్య పడిశాల నగేష్ రవి వెంకన్న ప్రవీణు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎంపీడీవో పల్లపు ఝాన్సీకి శుభాకాంక్షలు

జాజిరెడ్డిగూడెం నవంబర్ 07 (ప్రభాత వార్త)



జాజిరెడ్డిగూడెం మండల నూతన ఎంపీడీవోగా పల్లపు ఝాన్సీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ పరిరక్షణ సమితి మండల కోఆర్డినేటర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు జీడి వీరస్వామి ఆమెను శాలువాతో సన్మానించి, హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. నూతన ఎంపీడీవోగా ప్రజా సేవలో నిబద్ధతతో, పారదర్శకంగా పనిచేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు. సమితి సభ్యులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## వైభవంగా పూసోజు కుటుంబంలో నవ్య - సతీష్ వివాహం

**సంతోషాల నిండిన వేడుకలో బంధువులు, మిత్రులు ఆశీర్వాదాలు అందజేశారు**

జాజిరెడ్డిగూడెం నవంబర్ 07 (ప్రభాత వార్త)



అర్వపల్లి గ్రామానికి చెందిన విశ్వకర్మ సంఘం మండల నాయకుడు పూసోజు వెంకటేశ్వర్లు - నిర్మల దంపతుల కనిష్ట కుమార్తె నవ్యకు, నూతనకల్ మండలం పెదనేమిల గ్రామానికి చెందిన కాసోజు సతీష్తో శుక్రవారం వివాహం వైభవంగా జరిగింది. వివాహ వేడుక స్థానిక లక్షీ ్మ ఫంక్షన్ హాలులో ఆనందభరిత వాతావరణంలో జరిగింది. కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు వధూవరులను ఆశీర్వదించి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పూసోజు నాగాచారి, అంజమ్మ, పగడోజు పోతులూరి చారి, అనూష, శంకర్, రోజా, రాజేష్, రవళి తదితరులు పాల్గొన్నారు.

## అర్వపల్లిలో ఘనంగా వందేమాతరం 150 ఏళ్ల వేడుకలు


జాజిరెడ్డిగూడెం, నవంబర్ 7 (ప్రభాత వార్త):



జెడ్పీహెచ్ఎస్ అర్వపల్లి పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో కలిసి అర్వపల్లి జంక్షన్ వరకు దేశ భక్తి నినాదాలతో అర్వపల్లి ఎస్ఐఈటా సైదులు ఆధ్వర్యంలో ర్యాలీ తీసి జాతీయ గీతాన్ని ఆలపిస్తూ వందేమాతరం 150వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు దేశభక్తి నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించి, స్వాతంత్ర్య సమరయోధులను స్మరించారు. పాఠశాల ప్రాంగణం మొత్తం "వందేమాతరం" నినాదాలతో మార్మోగింది. ఎస్ఐ సైదులు మాట్లాడుతూ – "బంకిమ్‌చంద్ర చటర్జీ రచించిన వందేమాతరం జాతీయ గీతం దేశ ప్రజల్లో ఐక్యతను, దేశభక్తిని ప్రేరేపించింది. ఇది మన దేశ ఆత్మగౌరవానికి ప్రతీక. ప్రతి విద్యార్థి దేశ సేవకు ప్రేరణ పొందాలి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు దేశభక్తి గీతాలు పాడి, ప్రసంగాలు చేసి, సాంస్కృతిక కార్యక్రమాలతో అందరినీ ఆకట్టుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పొలము దున్నితే కొంగకు మేత వడ్లు అమ్మితే రైతుకు మేత

తిరుమలగిరి నవంబర్ 7 ప్రభాతవార్త



ఈ సంవత్సరం గత సంవత్సరం కంటే వర్షాలు అధికంగా పడడంతో రైతులందరూ పొలాలను ముందస్తుగా దులుతున్నారు ముందుగా పొలాలు దున్నడంతో కొంగలు పురుగులను ఆహారం చేసుకొని తినడానికి గుంపులు గుంపులుగా పొలంలో కనిపించాయి రైతు పొలం దుంతే కొంగలకు మేత అవుతుందని అదే పొలం పండితే రైతుకు మేత అవుతుందని సామెత ఇప్పుడు ఈ పొలంలో అదేవిధంగా కనపడుతుంది.

## రోడ్డు పునర్నిర్మాణానికి ఏర్పాట్లు

నూతనకల్.. నవంబర్ 07 ప్రభాతవార్త..

మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామంలో రోడ్డు అస్తవ్యస్తంగా మారి ప్రయాణికుల రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతుండడంతో గ్రామ పెద్దలు తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ ను రోడ్డు నిర్మాణ పనులు చేయించాలని కోరడంతో వారు ప్రత్యేక చొరవ తీసుకొని గ్రామంలో గల రోడ్డు ఇబ్బందులను తొలగించేందుకు హైవే రోడ్డు నుండి గ్రామం గుండా వెళ్లే తారు రోడ్డును పునర్నిర్మాణం చేసేందుకు ఏర్పాట్లు చేశారు. కాగా శుక్రవారం రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు లింగాల రామచంద్రయ్య, తాజా మాజీ సర్పంచ్ గుర్రం సత్యనారాయణ, నాయకులు చిర్ర శ్రీనాథ్ గౌడ్, అశోక్, యుధిష్టర్ రెడ్డి, లింగాల అనిల్ గౌడ్, తొనుకునూరి సతీష్ గౌడ్, లింగాల లోకేష్ గౌడ్, మహేష్ గౌడ్, సైట్ కాంట్రాక్టర్ తదితరులు పాల్గొన్నారు.



## 150 ఏండ్లు పూర్తి చేసుకున్న వందేమాతర గీతం

**ఎంపీడీవో సునీత..**

నూతనకల్.. నవంబర్ 07 ప్రభాతవార్త..



స్వాతంత్ర సమరయోధులకు స్ఫూర్తినిచ్చి, ప్రజల హృదయాల్లో దేశభక్తిని వెలిగించి, భారత దేశ ఔన్నత్యాన్ని చాటి చెప్పిన గీతం వందేమాతర గీతమని ఎంపీడీవో సునీత అన్నారు. శుక్రవారం వందేమాతరం150 ఏండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల పరిషత్ కార్యాలయంలో సామూహిక గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఎంపీఓ శశికళ, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అర్వపల్లి దేవాలయానికి దేవరాజ వాహనం, పల్లకుల బహుకరణ

జాజిరెడ్డిగూడెం నవంబర్07 (ప్రభాత వార్త)



అర్వపల్లి శ్రీ దేవాలయానికి రిటైర్డ్ డీఎంహెచ్ఓ డాక్టర్ రమేష్ చంద్ర – వాణి దేవి దంపతులచే దేవరాజ వాహనం మరియు పల్లకుల బహుకరణ జరిగింది. ఈ సందర్భంగా దేవాలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా, చైర్మన్ అని రెడ్డి రాజేందర్ రెడ్డి, అర్చకులు రాంబాబు పవన్, మేకల రాంబాబు తదితరులు పాల్గొన్నారు. దాతల సేవాభావాన్ని ప్రశంసిస్తూ చైర్మన్ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ – "భక్తులు ఇలా దేవాలయ అభివృద్ధికి ముందుకు రావడం స్ఫూర్తిదాయకం" అని తెలిపారు.

# హోరాహోరీగా గురుకుల జోనల్ స్థాయి క్రీడలు....

### నేటితో ముగియనున్న జోనల్ క్రీడలు....

*రాజపేట, నవంబర్ 7, ప్రభాతవార్త :*

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో పదకొండవ జోనల్ స్థాయి క్రీడలు బాలుర విభాగంలో రెండవ రోజు రాజాపేట తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో వివిధ పాఠశాలల నుండి వచ్చిన క్రీడాకారులు ఉత్సాహంగా



పాల్గొన్నారు. అథ్లెటిక్స్ లో అండర్ 14(100 మీటర్ ) పి.వెంకటస్వామి ఘన్ పూర్ (ప్రథమ స్థానం), కే.గణేష్ అనుముల (ద్వితీయ స్థానం) ఈ.ప్రణీత్ ఘన్ పూర్ (తృతీయ స్థానం), అండర్



17 (100 మీటర్) వై.ప్రణయ్ భువనగిరి (ప్రథమ స్థానం) హర్షవర్ధన్ తిప్పర్తి (ద్వితీయ స్థానం) ఎం.మహేష్ (తృతీయ స్థానం) అండర్ 19 (100 మీటర్) ఎం స్వామి తిప్పర్తి (ప్రథమ స్థానం) సి.హెచ్. పవన్ ఘన్ పూర్ పూర్ (ద్వితీయ స్థానం) వి.రామ్ చరణ్ అనుముల (తృతీయ స్థానం), షార్ట్ పుట్ అండర్ 19 పి.అరవింద్ అనుముల (ప్రథమ స్థానం) వెంకన్న జనగాం (ద్వితీయ స్థానం)ఎల్.చరణ్ ఘన్ పూర్ (తృతీయ స్థానం) లాంగ్ జంప్ అండర్ 14 ఎం.చైతన్య చండూరు (ప్రథమ స్థానం) కే.గణేష్ అనుముల (ద్వితీయ స్థానం) డి.చిరంజీవి అనుముల (తృతీయ స్థానం), ఫుట్ బాల్ అండర్ 19 ఫైనల్ రాజాపేట జట్టుపై జనగామ జట్టు ఘన విజయం సాధించారు .యాదాద్రి డిసిఒ సుధాకర్,వైస్ ప్రిన్సిపాల్ వేణు ప్రసాద్,పి.డి లు, పి ఈ టి లు ఉపాధ్యాయులు అథ్లెటిక్స్ లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు బహుకరించారు. ఈ క్రీడ పోటీలను క్రీడల




సమన్వయకర్త జి.శ్రీనివాస్,పి.డి వెంకటేశ్వర్లు, పి.డి కిషన్ పి.ఈ.టి శృతి లు క్రీడలను పర్యవేక్షి ంచారు. 8వ తేదీ శనివారం మూడు రోజుల క్రీడా పోటీలు ముగియనున్నాయి. ముగింపు కార్యక్రమంలో రోడ్డు జిల్లా కలెక్టర్ హాజరు కానున్నారు.

# ఆ రోడ్డులో ప్రయాణం యమ డేంజర్...?

### ప్రమాదాల కేంద్రంగా మారిన కొణిజర్ల వైరా జాతీయ రహదారి..!
### నిత్యం ప్రాణభయంతోనే పయనించాల్సిన దుస్థితి ...?
### కిలోమీటర్కి 150 గుంతలు పడ్డా మరమ్మత్తులకు నోచుకోదు

*కొణిజర్ల నవంబర్ 07 ప్రభాత వార్త:*

రేపటి భవిష్యత్తుకి అభివృద్ధి పేరుతో ప్రజాఓటుతో రాజులు, రాజ్యాలు మారినా ప్రజల తల రాతలు, బాటలు మారడం లేదనడంలో సందేహం లేకుండా,అధికార యంత్రాంగం పనితీరు కి అద్దం పట్టేలా , రాష్ట్రంలో జాతీయ రహదారులు ఎక్కడి కక్కడ గుంతలు పడి ఆధ్వాణ్ణంగా తయారైన యమ డేంజర్ గా మారిన దుస్థితి, వారు చేస్తున్న అభివృద్ధికి గీటురాయి కొలమానంగా దర్శనమిస్తున్నాయి. ఐనా కూడా అధినాయకులు స్పందించి ఒక్క అడుగు ముందుకు వేసి గుంతలకు మోక్షం చూపని దుస్థితి నేడు కొణిజర్ల వైరా జాతీయ



రహదారి గుంతలతో దర్శనమిస్తుండడంతో ప్రయాణికులు నిత్య నరకాన్ని చవి చూస్తున్నారు. ఖమ్మం జిల్లా కేంద్రానికి సమీపదూరంలో ఉన్న కొణిజర్ల మండలం కేంద్రం మీదుగా వెళ్తున్న జాతీయ రహదారిలో కొణిజర్ల పల్లిపాడు మధ్య కిలోమీటర్కి 150 గుంతలు పడి, నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నా మరో గత్యంతరం లేక ప్రాణభయంతోనే ప్రయాణం కొనసాగించాల్సి న గతి పట్టింది. ఐనా సంబందిత ఆర్ అండ్ బీ అధికారులు పట్టించుకున్న పాపాన పోకపోవడంతో వాపని తీరు మొద్దు నిద్రలో జోగుతున్నట్లు ఉందని మండల ప్రజలు విమర్శిస్తున్నారు. కొన్ని నెలలుగా ఇలా నరక ప్రయాణంగా మారిన గుంతల రోడ్డు గుండా స్థానిక మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రయాణిస్తూ పోతున్నారే కానీ పాపం అనే జాలి కూడా తలవకుండా, ప్రయాణికులు అనుభవిస్తున్న కష్టాన్ని దృష్టిమరచి వ్యవహరిస్తుండడం, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడడమేనని విమర్శ లేకపోలేదు. ఇలానే జాతీయ రహదారిలో పెద్ద గుంత వల్లే చేవెళ్ల బస్సు ప్రమాదం చోటు చేసుకొని 20మందికి పైన ప్రయాణికులు ప్రాణాలను బలి తీసుకుంది.ఐనా కూడా గత అనుభవాల దృష్ట్యా ప్రభుత్వ అధికార యంత్రాంగం స్పందించి గుంతలు పడ్డ రోడ్లకు పరమత్తులకు చేయాలని ముందుకు రాకపోవడం దురదృష్టకరం. ఇంకా మున్ముందు ప్రమాదాలెన్ని జరిగి ఎందరు ప్రాణాలు బఅలిగొనాలా అని భయంతో ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించాల్సి న భాద్యతను పాలకులు మరవడం ప్రజల హక్కులు.కాలరాయడమే, కావున అధికారయంత్రాంగం స్పందించి రహదారుల్లో పడ్డ గుంతలు పుడ్చేలా చెర్యలు చేపట్టి ప్రాణాలు కాపాడాలని ప్రజలు వేడుకొంటున్నారు.

# తుఫానుకు దెబ్బతిన్న పంటలను పరిశీలించండి

*వైరా టౌన్ నవంబర్ 7 (ప్రభాత వార్త)*

జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో బిజీగా ఉండి కూడా వైరా నియోజకవర్గ రైతాంగానికి ఎలాంటి ఇబ్బంది కలగకూడదని ఈ మధ్యకాలం లో కురిసిన వర్షాలకు నియోజకవర్గంలో పూర్తిస్థాయిలో పంటలు దెబ్బతిన్నాయి. తద్వారా ఎక్కడైతే పంట నష్టం జరిగిందో నియోజకవర్గ పరిధిలో ఉన్న సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు పంట నష్టం అంచనా వేయాలని ఫోన్లోని ఆదేశించినారు. వెంటనే సంబంధిత రైతులకు పంట నష్టం పరిహారాన్ని అందించే విధంగా మీరందరూ తక్షణమే పంట నష్టాన్ని నమోదు చేయాలని సూచించినారు. ఈ



సందర్భంగా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు ఎప్పుడు అధైర్యపడద్దని కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చింది. దానికి కూడా పకృతి వైపరీత్యాల వల్ల మొన్న వచ్చిన భారీ తుఫానులకు పంట నష్టం జరిగింది నష్టపోయిన రైతులు అధైర్య పడకండి. మీ పంటను పంట నష్టాన్ని అంచనా వేసి నష్టపరిహారం అందిస్తామని ఈ సందర్భంగా రైతన్ననికి తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో వైరా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, కొణిజర్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు వడ్డే నారాయణరావు, ఎన్కూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు స్వర్ణ నరేందర్, సింగరేణి మండల కాంగ్రెస్ అధ్యక్షులు తలారి చంద్ర ప్రకాష్, జూలూరుపాడు మండల కాంగ్రెస్ అధ్యక్షులు మంగిలాల్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వేముల కృష్ణ ప్రసాద్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, అశోక్ మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనారోగ్య బాధితుడిని ఆదుకున్న టిడిపి నాయకులు

*వైరా రూరల్ నవంబర్ 7 (ప్రభాతవార్త)*

వైరా మండలం నారపనేని పల్లి గ్రామం లో అనారోగ్యం తో బాధపడుతున్న మండల తెలుగుదేశం పార్టీ మాజీ కార్యదర్శి రాచబంటి కృష్ణయ్య ను వారి స్వగృహం లో పరామర్శించి రూ 11000 లు మందులు అందజేసిన మండల పార్టీ అధ్యక్షుడు కిలా రు సురేంద్ర, మండల పార్టీ కార్యదర్శి గాలి రామకృష్ణ,వైరా పట్టణ పార్టీ ఉపాధ్యక్షుడు పమ్మీ అర్జున్ మరియు మండల తెలుగు దేశం పార్టీ నాయకులు చావా కాంతా రావు, మన్నే పల్లి ప్రదీప్,మేదరమెట్ల పూర్ణ చంద్ర రావు తదితరులు పాల్గొన్నారు

# చౌటుప్పల్ వార్త

## నూతన పిఆర్సి ని వెంటనే ప్రకటించాలి



*నాగారం నవంబర్ 7 ప్రభాతవార్త.*

పెండింగ్ డియాలను విడుదల చేసి నూతన పిఆర్సి వెంటనే ప్రకటించాలని టి పి టి ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పుప్పాల వీరన్న అన్నారు శుక్రవారం నాగారం మండల కేంద్రంలో మండల శాఖ నూతన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు జీరో వన్ జీరో కింద వేతనాలు మంజూరు చేయాలని సూచించారు ఉపాధ్యాయులకు హెల్త్ లెస్ అమలు చేయాలన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు రాచూరి ప్రతాప్ వి మల్లయ్య బి శ్రీనివాస్ సిహెచ్ రవి తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం.

*కామేపల్లి, నవంబర్ 7 ప్రభాతవార్త:*

రాజకీయాలు వర్గాల కతీతంగా బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తో మాత్రమే సాధ్యపడుతుందని, కాంగ్రెస్ పార్టీలోనే నిజమైన రాజకీయ ప్రజాస్వా మ్యం ఉందని,కావున బీసీ బిడ్డ నవీన్ యాదవ్ ను అత్యధిక మెజార్టీతో గెలి పించుకోవాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య,డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ జూబ్లీహిల్స్ నియోజకవ ర్గం ఓటర్లకు పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక రాజకీయంగా వేడెక్కిస్తుంది.అధి కార పార్టీ కాంగ్రెస్ పార్టీకి,బిఆర్ఎస్,బిజెపి పార్టీలకు అగ్నిపరీక్షగా మారింది.కేవలం మూడు రోజుల్లో ప్రచారం ముగియనుం డగా అధికార ప్రతిపక్షాల మధ్య ప్రచార హోరు విమర్శల హోరు కొనసాగుతూ ఉంది.అన్ని పార్టీల ముఖ్య నేతలు జూబ్లీహిల్స్ ప్రచారంలో నిమగ్నమయ్యారు. ఈ నేపథ్యంలో ఇల్లందు నియోజకవర్గ ము నుండి ఎమ్మెల్యే కోరం కనకయ్య, కామేపల్లి మాజీ జెడ్పిటిసి మేకల మల్లి బాబు యాదవ్,జిల్లా కాంగ్రెస్ నాయకుడు షేక్ ఫతే మహమ్మద్ లు జూబ్లీహిల్స్ ని యోజకవర్గంలో ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి పథకాలను వివరి స్తూ,కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఎందుకు ఓటెయ్యాలి అనే విషయాన్ని ప్రచారం చేయడం జరిగింది.శుక్రవారం హైదరాబా ద్ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో రెహమ త్ నగర్, బోరబండ కృష్ణానగర్, ఎర్రగడ్డ ఏరియాలో జరిగిన ప్రచారం సందర్భంగా వారు మాట్లాడుతూ నవీన్ యాదవ్ గెలుపు సునాయాసమని, గెలుపును ఆపే శక్తి ఎవరికీ లేదని, కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి, నవీన్ యాదవ్, వారి తండ్రి చిన్న శ్రీశైలం యాదవ్ నవ యువ ఫౌండేషన్ ద్వారా చేపట్టిన సామాజిక సేవా కార్యక్రమాలు,కాంగ్రెస్ పార్టీని గెలిపి స్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తోటకూరి శివయ్య, ధనియాకుల హనుమంత రావు, డేగల రాజు,వేల్పుల కుమార్,మూల మధుకర్ రెడ్డి,వీరబాబు,సొసైటీ ఉపాధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు,చింటూ,ఏ.శివ, రేళ్ల పద్మ,మాజీ ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య,ముసలయ్య,రంగారావు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటికి శంకుస్థాపన

*కారేపల్లి నవంబర్ 7 ప్రభాతవార్త*

సింగరేణి మండలం గిద్దెవారిగూడెంకు చెందిన సొసైటీ డైరెక్టర్ డేగల ఉపేందర్ భార్య డేగల ధనలక్ష్మి కి మంజూరైన ఇందిరమ్మ ఇంటికి కాంగ్రెస్ నాయకులు శుక్రవారం ముగ్గు పోసి, శంకుస్థాపన చేశారు. రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకురాలు పగడాల మంజుల మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి విడతల వారీగా ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయబడతాయని, ఈ విషయంలో ఎవరు అధైర్యపడవద్దన్నారు. కార్యక్రమంలో పగడాల మంజుల పెద్ద బోయిన ఉమాశంకర్, మండల మహిళా అధ్యక్షురాలు వీసాల ఛాయాదేవి వెంకటేశ్వర్లు, ఎండి హనీఫ్, డేగల వెంకన్న, బుజ్జి బాబు,గోసి వెంకట కృష్ణ, సీటు మల్లేష్, వీరబాబు

## జాతీయ రహదారులు, జనావాసాల వద్ద మద్యం అమ్మకాల అనుమతి వద్దు

*హుజూర్ నగర్ టౌన్, నవంబర్ 07, ప్రభాతవార్త :*




జాతీయ రహదారులైన ఎన్ హెచ్ 167, 65 లతో పాటు, పట్టణ ప్రధాన రహదారుల, జనా వాసాల వద్ద మద్యం షాపులు ఏర్పాటు చేయకుండా నిరోధించా లని వినియోగదారుల సంక్షేమ సంఘం నియోజకవర్గ కార్యదర్శి వందిరి ఎల్లారెడ్డి కోరారు. శుక్ర వారం ఆయన హుజూర్ నగర్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మద్యం వైన్ షాపులు, బార్లు, బెల్ట్ షాపులు ఇటీవల రాష్ట్రంలో విచ్చలవిడిగా పెరగడం వల్ల దొంగతనాలు నేర ప్రవృత్తి పెరు గుతుందని రోడ్డు ప్రమాదాలు కూడా ఎక్కువ అయ్యాయని ఆయన అన్నారు. ముఖ్యంగా ప్రధాన రోడ్ల వెంట వయనించే భారీ వాహనాల డ్రైవర్లు, ఇతర వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపడంతో రోడ్డు ప్రమాదాలు పెరిగాయని, అమాయకుల ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. మద్యం అమ్మ కాలు ఎక్కడపడితే అక్కడ విచ్చల విడిగా పెరగడంతో నేర ప్రవృత్తి పెరుగుతుందని, లా అండ్ ఆర్డర్ సమస్య ఉత్పన్నం అవుతున్న విషయం సంబంధిత పోలీస్, ఎక్సైజ్ అధికారులు చెబుతు న్నారని మద్య అమ్మకాల విషయంలో కొంత నియంత్రణ లేకపోతే యువత మద్యం బాని సలు గా మారటమే కాకుండా నేరాలు, రోడ్డు ప్రమాదాలు పెరి గిపోతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎక్సైజ్, నేషనల్ హైవే అథారిటీ అధికా రులకు రిజిస్టర్ పోస్టు ద్వారా ఫిర్యాదు చేసినట్టు తెలి పారు.

## జాతీయ గేయం కు 150 సంవత్సరాలు పూర్తి



*మోటకొండూర్, నవంబర్ 07, ప్రభాతవార్త:*

బంకించంద్ర ఛటర్జీ రచించిన జాతీయ గేయం వందేమాతరం 2025 నాటికి 150!!సంవత్స రాలు పూర్తయిన సందర్భంగా మోటకొం డూర్ మండల కేంద్రంలోని శుక్రవారం ఎంపీ డీవో కార్యాలయంలో అన్ని ప్రభు త్వ,ప్రైవేటు కార్యాలయాలు, పాఠ శాలల్లో, గ్రామపంచాయతీ కార్యాల యాల వద్ద మండలంలోని వివిధ గ్రామాలలో పలుకూడళ్ల లో వందే మాత రం సామూహిక గేయాలాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ఎంపీడీవో ఇందిరా, ఎస్సై అశోక్, పాఠశాలల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బం ది,అధికారులు, ప్రజా ప్రతినిధులు విద్యార్థిని విద్యార్థులు,గ్రామ ప్రముఖులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## కుక్ర కోణంతోనే మున్సిపల్ కార్యాలయంలో చోరీ: సిపిఐ

*యాదగిరిగుట్ట, నవంబర్ 7,ప్రభాతవార్త:*

సిపిఐ మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కి చోరీ కుట్ర కోణంతోనే జరిగిందని చోరీకి సంబంధించిన విషయాలు బహిరంగంగా ప్రజలకు తెలియజేయాలని శుక్రవారం వినతి పత్రం అందజేయడం జరిగింది. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పేరబోయిన మహేందర్, మున్సిపల్ శాఖ కార్యదర్శి బబ్బూరి శ్రీధర్ లు మాట్లాడుతూ బుధవారం యాదగిరిగుట్ట మున్సిపల్ కార్యాలయంలో జరిగిన దొంగతనానికి సంబంధించి ఈరోజు మున్సిపల్ కార్యాలయం పరిశీలించి అక్కడ పరిస్థి తులను తెలుసుకున్నారు. చోరీకి ప్రయత్నించిన వాళ్లు కుట్రకోణంతోనే చేసిన విధంగా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో ప్రతి వస్తువు ప్రజలు టాక్స్ ద్వారా చెల్లించిన రూపాయల ద్వారా కొనుగోలు చేసింది కాబట్టి రికార్డులకు సంబంధించిన విషయాలు జరిగిన నష్టం విషయాలు చోరీకి సంబంధించిన ప్రతి విషయా న్ని ప్రజలకు బహిరంగంగానే మున్సిపల్ కమిషనర్ తెలియజేయాలని సిపిఐ డిమాండ్ చేయడం జరిగింది. పట్టణంలో అమృత్ కింద వేసే పైప్ లైన్ పూర్తి గా అనుసారంగా వేస్తున్నారని పైపులైన్లు వేయడానికి అవకాశం ఉన్న సిసి రోడ్లు బ్రేక్ చేయడం జరుగుతుందన్నారు. దానివలన ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని ఎక్కడైతే సిసి రోడ్డు బ్రేక్ చేశారో అక్కడ తక్షణమే సీసీ ప్యాచ్ వర్కు చేయాలని కోరారు. గతంలో మిషన్ భగీరథ సమయంలో కూడా ఈ రకంగా సిసి రోడ్లు బ్రేక్ చేసి ప్యాచ్ వర్క్ చేస్తామని చెప్పి చేయలేదని తెలిపారు.ఇప్పుడు కూడా అదే రకంగా జరిగే అవకాశం ఉందని ఈ పైప్ లైన్ కోసం చేసిన సీసీ ప్లేట్ల వలన పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారని తక్షణం సీసీ ప్యాచ్ వర్క్ లను చేయాలన్నారు. మూడు పీట్ల లోతుల వేయవలసిన పైప్ లైన్లు కేవలం ఫిట్ నరా లోతుల్లోనే వేస్తున్నా రని,అధికారులు స్పందించి ప్రతి పైప్ లైన్ మూడు మూడు ఫీట్ల లోతులో వెయ్యాలన్నారు. ఈ కార్యక్రమం లో పెరబోయిన పెంటయ్య, ఎరబోయిన బంగారి, గోరేటి రాములు, గోపగాని రాజు,అరె పుష్ప, తుమ్మల ఇస్తారీ తదితరులు పాల్గొన్నారు.

## స్పార్క్ ఫెస్ట్ లో రాణించిన మైనారిటీ గురుకుల విద్యార్థులు ఇద్దరు బాలికలు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

*హుజూర్ నగర్ టౌన్, నవంబర్ 7, ప్రభాతవార్త :*



ఉమ్మడి నల్లగొండ జిల్లా మైనార్టీ గురుకులాల స్థాయిలో నిర్వహిం చిన స్పార్క్ ఫెస్ట్ లో హుజూర్ నగర్ లోని ముస్లిం మైనారిటీ బాలికల గురుకుల విద్యార్థినులు ప్రతిభ చాటారని ప్రిన్సిపల్ ఎస్ కే రెహానా శుక్రవారం తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తం గా 13 మైనారిటీ గురుకుల పాఠ శాల విద్యార్థులకు నవంబర్ 6 న నిర్వహించిన ఈ స్పార్క్ ఫెస్ట్ లో భాగంగా ఉర్దూ లో వ్యాస రచన జూనియర్ విభాగంలో సయ్యద్ అంజుమ్, హ్యాండ్ బాల్ క్రీడలో నూకపంగు ఆకాంక్ష లు ప్రత్యేక ప్రతిభతో రాణించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక య్యారని తెలిపారు. ఉపాధ్యా యుల సమిష్టి కృషితో విద్యార్థి లను అన్ని రంగాల్లో రాణించే దుకు కృషి చేస్తున్నట్లు ఆమె తెలిపారు.

## సీనియర్ సివిల్ జడ్జి కి పదోన్నతి

*హుజూర్ నగర్ క్రైమ్, నవంబర్ 07, ప్రభాతవార్త:*



హుజూర్ నగర్ సీనియర్ సివిల్ జడ్జిగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్న రాధాకృష్ణ చౌహాన్ కు సూర్యాపేట జిల్లా మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తిగా పదోన్నతి కల్పిస్తూ హుజూర్ నగర్ నుండి బదిలీ చేస్తూ తెలంగాణ రాష్ట్ర హైకోర్టు రిజిస్ట్రార్ శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు. ఆయన ఇక నుండి సూర్యాపేట జిల్లా మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తిగా విధులు నిర్వహించటం తో పాటుగా హుజూర్ నగర్ రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తిగా అలాగే పోక్సో కోర్టు న్యాయమూర్తిగా కూడా అదనపు పూర్తి బాధ్యతలు స్వీకరించాలంటూ ఆ ఉత్తర్వులలో హైకోర్టు రిజిస్ట్రార్ పేర్కొన్నారు. ఈనెల 14వ తేదీలోగా బదిలీ కాపాడిన ప్రాంతం నుండి రిలీవ్ అయి నూతన న్యాయస్థానంలో ఉద్యోగ బాధ్యతలు స్వీకరించాల్సిందిగా ఆ ఉత్తర్వులలో పేర్కొన్నారు. కాగా ఇక్కడ సీనియర్ సివిల్ జడ్జిగా పనిచేస్తున్న రాధాకృష్ణ చౌహాన్ కు పదోన్నతి కల్పించడం తో పాటు ఆయనను హుజూర్ నగర్ రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తిగా కూడా నియమించటం పట్ల బార్ అసోసియేషన్ సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## నేషనల్ లీగల్ సర్వీసెస్ డే ర్యాలీ




*హుజూర్ నగర్ క్రైమ్, నవంబర్ 07, ప్రభాతవార్త:*

ఈ నెల 9 న నిర్వహించనున్న నేషనల్ లీగల్ సర్వీసెస్ డే సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి రాధాకృష్ణ చౌహాన్ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రజలకు న్యాయ సేవల గురించి అవగాహన కల్పించడానికి , ఉచిత న్యాయ సహాయం అందించాలనే లక్ష్యం, ప్రజలకు తమ చట్టబద్ధమైన హక్కులు , న్యాయ ప్రక్రియల గురించి అవగా హన కల్పించడం న్యాయ సేవల ప్రాముఖ్యతను తెలియజేయడానికి ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, ఎస్ఐ మోహన్ బాబు , పారా లీగల్ వాలంటీర్లు, లీగల్ సర్వీసెస్ అథారిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి సాయం

*రాజాపేట, నవంబర్ 7, ప్రభాతవార్త :*



రాజాపేట మండలం దూది వెంకటాపురం గ్రామంలో ఇటీవల మరణించిన రుద్రోజు సుశీల కుటుంబాన్ని శుక్రవారం ఇరుగదిండ్ల వెంకటేష్ (ఏసు) పరామర్శించి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మృతురాలి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఇరుగదిండ్ల వెంకటేష్ ను వివిధ పార్టీల నాయకులు అభినందించారు.

## గ్రామాలలో హెల్త్ క్యాంపులు నిర్వహించాలి..

*హుజూర్ నగర్ రూరల్, నవంబర్ 07,ప్రభాతవా*



ఇటీవల కురిసిన వర్షాల కారణంగా మండల పరిధిలోని గ్రామాలలో విష జ్వరాలు ప్రబలినాయని వెంటనే గ్రామాలలో వైద్యాధికారులు హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేసి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలనితెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోసన బోయిన హుస్సేన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం మండల పరిధిలోని లింగగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సందర్శించి అందులోని సమస్యలను పరిష్కరించాలని పీహెచ్ సి డాక్టర్ వేణుగోపాల్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా హుస్సేన్ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అనేక సమస్యలు ఉన్నాయన్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో 24 గంటలు వైద్యం అందేలా చూడాలని,పీహెచ్ సి లో ముగ్గురు డాక్టర్స్ అందుబాటులో ఉండాలి కానీ ,ఒకరు మాత్రమే అందుబాటులో ఉంటున్నారని,మిగతా ఇద్దరు డాక్టర్ లు డిప్టేషన్ లో పని చేస్తున్నారన్నారు.అదేవిధంగా పిహెచ్ సిలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. రోగులకు అవసరమైన అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచాలని కోరారు.ప్రభుత్వ హాస్పిటల్స్ లో నెలకొన్న సమస్యల పై నవంబర్ 9న జిల్లా వైద్యాధికారికి వినతి పత్రం అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు షేక్ ,ఖాసిం తంగెళ్ల ,గోపరాజు అన్నమనేని, మాధవరావు షేక్, సైదా తేనె ,సీతారాములు బండి ,గోపి తదితరులు పాల్గొన్నారు.

## ఇంచార్జ్ డిప్యూటీ డిఎంహెచ్ వో గావేణుగోపాల్ నాయక్

*హుజూర్‌నగర్ రూరల్, నవంబర్ 07,ప్రభాతవా*



హుజూర్ నగర్ మండల పరిధి లోని లింగగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ నాయక్ ను ఇన్చార్జి డిప్యూటీ డిఎం!!హెచ్ ఓ గా నియమిస్తున్నట్లు జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ అధికారి పి.చంద్రశేఖర్ ఉత్తర్వులు శుక్రవారం జారీ చేశారు. ఇప్పటివరకు డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ గా పనిచేసిన డాక్టర్ జయ మనోరి పదోన్నతి పొందడంతో,వేణుగోపాల్ నాయక్ ను ఇన్చార్జి డిప్యూటీ డిఎంహెచ్వో గా నియమించినట్లు ఉత్తర్వుల్లో తెలిపారు.

## వందేమాతరం తో ఐకమత్యం పెరుగుతుంది



*హుజూర్ నగర్ క్రైమ్ , నవంబర్ 07, ప్రభాతవార్త:*

వందేమాతరం గీతం స్వాతంత్రోద్యమ సమయంలో ప్రజలకు స్ఫూర్తిని ఇచ్చిన గేయమని హుజూర్ నగర్ ఎస్ ఐ మోహన్ బాబు అన్నారు . వందేమాతరం జాతీయ గీతం150వ వసంతం పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం పోలీసుశాఖ ఆధ్వర్యంలో పట్టణంలో ని పలు పాఠశాల విద్యార్థులు తో వందేమాతరం గీతాలాపన చేసి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వందేమాతరం గీతం ముఖ్య ఉద్దేశం విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, గ్రీన్ ఫుడ్ స్కూల్ విద్యార్థులు, టీచర్స్ తదితరులు పాల్గొన్నారు .

## తేమశాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

### కలెక్టర్ ఎం.హనుమంతరావు

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :

తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావు అధికారులను ఆదేశించారు.శుక్రవారం భువనగిరి మండలంలోని అనంతారం గ్రామంలోని పి.ఏ.సి.ఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు జరిగిన కొనుగోలు వివరాలను తెలుసుకున్నారు. రైస్ మిల్లులకు ధాన్యం తరలింపునకు అవసరమైన లారీలను తక్షణం పంపేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.కేంద్రంలో ఉన్న ధాన్య కుప్పలను స్వయంగా పరిశీలించిన కలెక్టర్, తేమ శాతం ఉన్న ధాన్యం ఎన్ని కుప్పలలో ఉందో తెలుసుకుని, తక్షణమే కొనుగోలు చేయాలని సూచించారు.అకాల వర్షాల వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో, మళ్లీ వాతావరణంలో మార్పులు రాకముందే మొత్తం ధాన్యం కొనుగోలు పూర్తిచేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.కొనుగోలు కేంద్రంలో సరిపడా టార్పాలిన్లు ఉన్నాయా అని పరిశీలించి, రైతులు ధాన్యాన్ని వాటిలో ఉంచుకునేలా చూడాలని సూచించారు. అలాగే రైతులకు మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయా అని కూడా వివరాలు అడిగి తెలుసుకున్నారు.



## నూతన వధూవరును ఆశీర్వదించిన తిరుమల్ రెడ్డి.

నూతనకల్.. నవంబర్ 07 ప్రభాతవార్త

మండల పరిధిలోని పెదనెమిల గ్రామానికి చెందిన కాసోజు సతీష్ నవ్య ల వివాహ మహోత్సవానికి శుక్రవారం మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నల్లెడ తిరుమల్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి యువజన కాంగ్రెస్ నాయకులు కారింగుల గణేష్ గౌడ్,కొండ దిలీప్ రెడ్డి,బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్ట శ్రీలక్ష్మి నర్సింహస్వామి వారి ఆలయ పరిసర ప్రాంతాలను పర్శిలించిన కార్యనిర్వాహణాధికారి.

యాదగిరిగుట్ట, నవంబర్ 07,ప్రభాతవార్త:

శుక్రవారం ఎస్ వెంకట్రావ్ ఐ ఏ ఎస్ కార్యనిర్వాహణాధికారి దేవస్థానంలోని అన్ని విభాగములను పర్శిలించడం జరిగింది, అందులో భాగంగా ఆలయము, ఆలయ పరిసర ప్రాంతములు మాడవీదులు, శివాలయము ,శివాలయ మెట్ల మార్గం, కొండపైన పుష్కరిణి, ప్రసాద విక్రయశాల, సేల్ కౌంటర్స్, మొదలగు వాటిని ఆయన పర్శిలించారు.క్యూ లైన్స్ పరిశీలధర్మ దర్శనము క్యూ లైన్ మొదలుకొని ఆలయము వరకు అన్ని క్యూ లైన్స్ యందలి సదుపాయలను పరిశీలించారు. క్యూ లైన్స్ యందలి భక్తులతో సమయ వివరములు సదుపాయముల గురించి ఆరా తీశారు. క్యూ లైన్ మూమెంట్ కు సంబందించి ఇంజనీరింగ్ అధికారులకు,ఎస్ పి ఫ్ భద్రతా సిబ్బందికి పలు సూచనలు జారీ చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలన్నారు.భక్తులకు నిరంతరణ ఉచిత ప్రసాద వితరణ పరిశీలించారు . ప్రతి భక్తునికి ఉచిత ప్రసాదము అంతరాయం లేకుండా అందేలా చూడాలని ఆలయ అధికారులను ఆదేశించారు. పులిహోర నాణ్యతను మరింత పెంచి నాణ్యమైన నిరంతర ప్రసాదము అందించుటకు ఆలయ అధికారులకు తెలిపారు.శివాలయము పరిశీలకార్తీక మాసము సందర్భముగా భక్తుల రద్దీని పరిశీలించారు. రాబోవు రెండు సోమవారములు, మాస శివ రాత్రి, ఏకాదశి రోజులలో శివాలయము నందు కూడా ఉచిత ప్రసాదము ఏర్పాటు చేయాలని ఆదేశించారు.పుష్కరిణి పరిశీలించారు, పుష్కరిణి స్థాన సంకల్పం కు సంబంధించి సూచిక బోర్డ్స్ ఏర్పాటు చేయమని సూచించారు. పుష్కరిణి ప్రదేశం వద్దభక్తులకు అందుబాటులో ఉండేవిధముగా ప్రత్యేకంగా సిబ్బందిని ఏర్పాటు చేయమన్నారు.ప్రసాదం తయారీ, కౌంటర్స్ పరిశీలించి భక్తులకు సరిపడా లడ్డు, పులిహోర సక్రమంగా సరఫరా గావించబడుచున్నది లేనిది పరిశీలించారు భక్తుల రద్దీ కనుగుణంగా ముందస్తుగానే ప్రసాదాలు తయారు చేయించి అంతరాయము లేకుండా సరఫరా చేయలని సంబంధిత అధికారులకు సూచించారు.కొండపైన కొబ్బరికాయల దుకాణం, కార్తీకదీపం స్టాల్స్, రేట్స్ పరిశీలించారు తప్పనిసరిగా నిర్ణీత రుసుముకే టెంకాయలు, వస్తువులు విక్రయించుటకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసారు,లేనియెడల టెండర్ రద్దు చేయబడును అని వారికి తెలియజేశారు.అదే మాదిరిగా కార్తీకదీపం స్టాల్స్ నిర్వాహకులు ఏర్పాటుచేసిన భద్రతా ప్రమాణాలు కూడా పరిశీలించారు.ఈ పారశీలనలోకార్యనిర్వహణఅధికారి వెంట దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ జె.దయాకర్ రెడ్డి, ఇంచార్జి డి ఈ ఓ జె కృష్ణ, సహాయ కార్యనిర్వహణాధికారి పి నవీన్ కుమార్, మహేష్ ,శంకర్ నాయక్, ఎస్ పి ఫ్ ఆర్ఐ శేషగిరి రావు, ఇతర ఆలయ అధికారులు పాల్గొన్నారు.





## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నెలకొన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలి

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం

జిల్లా ఉపాధ్యక్షురాలు మిట్టపల్లి లక్ష్మి

తిరుమలగిరినవంబర్ 7 ప్రభాతవార్త




తిరుమలగిరి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నెలకొన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు మిట్టపల్లి లక్ష్మి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం తిరుమలగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కమిటీ పిలుపులో భాగంగా తిరుమలగిరి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నెలకొన్న సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా జీఎంపిఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్యఆయన మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సౌకర్యాలు మెరుగుపరచాలని కోరారు. ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. . తిరుమలగిరి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డయాలసిస్ సెంటర్ ను ప్రారంభించాలన్నారు. మందుల కొరతను నివారించి అన్ని రకాల వైద్య పరీక్షలు చేయాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి అటెండర్ ల సంఖ్యను పెంచాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో పనిచేస్తున్న ఏఎన్ఎం లను పర్మినెంట్ చేయాలన్నారు. తిరుమలగిరి ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా తీర్చిదిద్దాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి వనం సోమయ్య, జి ఎం పి ఎస్ జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య, నాయకులు పానుగంటి శ్రీను, నలుగురి రమేష్, పడమటింటి నగేష్, పులిమామిడి బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## అర్వపల్లి పీహెచ్‌సీని 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలి

జాజిరెడ్డిగూడెం నవంబర్07 (ప్రభాత వార్త)

అర్వపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పులుసు సత్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం అర్వపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కమిటీ పిలుపుమేరకు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నెలకొన్న సమస్యలపై సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా పులుసు సత్యం మాట్లాడుతూ అర్వపల్లి పీహెచ్‌సీ 24 గంటలు వైద్య సేవలు అందిస్తోంది. దీన్ని 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేస్తే పరిసర ప్రాంత ప్రజలకు ఎంతో మేలు జరుగుతుంది" అని అన్నారు.అలాగే కుక్క కాటు మందు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచాలని, ఖాళీగా ఉన్న సిబ్బంది పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, మండల కేంద్రంలో డయాలసిస్ సెంటర్, పోస్టుమార్టం సెంటర్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఆసుపత్రిలో నెలకొన్న మౌలిక వసతుల లోపాలను త్వరితగతిన పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు సిగ శ్రీను, జిల్లా నాయకులు దేవరకొండ యాదగిరి, బూర్గుల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



## సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన కమిషనర్

### కపాస్ కిసాన్ యాప్‌లో బయ్యర్ల కుమ్మక్కుపై రైతుల ఆవేదన

ఆలేరు, నవంబర్ 7 ప్రభాతవార్త

ఆలేరు పట్టణంలోని సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రం శ్రీ మల్లికార్జున సెంటర్‌ను వ్యవసాయ శాఖ సంచాలకుడు డా. బి. గోపి, ఐఎఎస్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.యాదాద్రి భువనగిరి జిల్లాలో ఇప్పటివరకు 23 వేల క్వింటాళ్ల పత్తి కొనుగోలు జరిగింది. మొత్తం 13 కాటన్ మిల్లుల్లో 10 మిల్లుల్లో కొనుగోలు ప్రారంభమైంది. కపాస్ కిసాన్ యాప్ ద్వారా రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు సమాచారం అందింది. వెంటనే సీసీఐ అధికారులతో మాట్లాడి రైతులకు ఎల్లప్పుడూ సహాయం అందించాలంటూ ఆదేశించాం అన్నారు. అలాగే ఆయన ఎకరానికి పత్తి క్వింటాల్స్ పరిమితి ఏడు క్వింటాల్ నుండి 12 క్వింటాల్ పెంచాలనే రైతుల విజ్ఞప్తిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం. రెండు మూడు రోజుల్లో సమస్య పరిష్కారం అవుతుంది అని తెలిపారు.రైతులు మాట్లాడుతూ.ఆరుకాలం శ్రమించి పండించిన పత్తి పంటలు వర్షాలు, దళారుల ప్రాబల్యం కారణంగా నష్టపోతున్నాయి. కపాస్ కిసాన్ యాప్‌లో మిల్లర్లు, బయ్యర్లు కుమ్మక్కై పత్తి కొనుగోలు చేస్తున్నారు. దళారులే యాప్‌లో బుకింగ్ చేసుకుని రైతులను మోసం చేస్తున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు తేమ శాతం పేరుతో పత్తి తిరస్కరించకుండా ప్రభుత్వం తక్షణమే కొనుగోలు చేపట్టాలి. రైతుల రక్షణకు తగిన చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో ఏ డి ఏ టెక్నికల్ నీలిమ, ఏ ఓ టెక్నికల్ రాజేష్, మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్, ఏ ఈ ఓ శాలిని, మార్కెట్ కమిటీ సెక్రటరీ పద్మజ, అడిషనల్ సెక్రటరీ దివ్య, రైతులు జెల్లీ నర్సింహులు,చీర శ్రీనివాస్, జుకంటి సిద్దులు, బర్మ మల్లయ్య, నిర్వాహకులు ప్రసన్న, బిట్టు, నవీన్, కళ్యాణ్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

